అనుభవం..!

కాలం ఎవరికోసం ఆగదు..

ప్రతి అనుభవం ఎక్కడో ఒకచోట

ఉపయోగపడుతుంది ...

ఎందుకంటే ఏ అనుభవం సులువుగా రాదు...

అనుభవిస్తే తప్ప...!



DD9 వార్త

తెలుగు దినపత్రిక


## నగరంలో ఈ ప్రాంతాల్లో నిలిచిపోనున్న మంచినీటి సరఫరా

**హైదరాబాద్:** హైదరాబాద్ మహానగరానికి మంచినీటి సరఫరా చేస్తున్న కృష్ణా ఫేజ్ 1, 2, 3 పంపింగ్ స్టేషన్లకు విద్యుత్ అంతరా యం ఏర్పడనుంది. ఈ నేపథ్యంలో నవంబర్ 26వ తేదీన నగరంలో పలు ప్రాంతాల్లో మం చినీటి సరఫరాకు అంతరాయం ఏర్పడ నుం ది. ఈ మేరకు హైదరాబాద్ మెట్రో వాట ర్ వర్క్స్ అండ్ సీనరేజ్ బోర్డు ఉన్నతా ధికారు లు సోమవారం వెల్లడిం చారు. చార్మినార్, వినయ్ నగర్, బొజగుట్ట, రెడ్ హిల్స్, నారా యణ గూడ, ఎస్ ఆర్ నగర్, మారేడ్ పల్లి, కూకట్‌పల్లి,హయత్ నగర్, సైనిక్ పురి, ఉప్పల్, హఫీజ్ పేట్, రాజేంద్ర నగర్, మణికొండ, మీర్ పేట్ ప్రాంతాల్లో నీటి సరఫ రాకు తాత్కాలిక అంతరాయం వివరించారు.


www.dd9vaartha.com | సంపుటి : 01 సంచిక : 99 | మంగళవారం, నవంబర్ 25, 2025 , | పేజీలు - 10 | వెల : 3/-


## అన్ని రంగాల్లో పిల్లలు రాణించాలి





- చదువుతోనే ఉజ్వల భవిష్యత్
- కొడంగల్‌లో రూ.5వేల కోట్లతో ఎడ్యుకేషన్ క్యాంపస్
- తెలంగాణ నోయిడాగా కొడంగల్ అభివృద్ధి
- అభివృద్ధికి ప్రజలంతా అండగా నిలవాలి
- గతంలో ఎవరు సిఎం ఉన్నా కొడంగల్‌ను పట్టించుకోలే
- సొంత నియోజకవర్గం పర్యటనలో సిఎం రేవంత్ రెడ్డి

**కొడంగల్,నవంబర్ 24:** మన పిల్లలు అన్ని రంగాల్లో రాణించాలని, అత్యున్నత స్థానంలో ఉం డాలన్నదే తన ఆకాంక్ష అని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ నోయిడాగా కొడంగల్ నియోజకవర్గాన్ని తీర్చిదిద్దుతాం అన్నారు. గతంలో ఏ ముఖ్యమంత్రి ఉన్నా ఇటువైపు చూడ లేదని, అందుకే మీరిచ్చిన ఈ అవకాశంతో కొడంగల్‌ను తీర్చిదిద్దబోతున్నానని అన్నారు. అభివృద్ధితో వెళతున్న తనకు మీ ఆశర్వాదంతో మద్దతు పలకాలన్నారు. రాబోయే కొన్ని నెలల్లో కొడంగల్ రైల్వే పనులు ప్రారంభ మవుతాయి. నియోజకవర్గంలో సిమెంట్ పరిశ్రమ ఏర్పాటు చేయబోతున్నాం అని అన్నారు. కొడంగల్‌లో ఏ విద్యార్థీ ఆకలితో ఉండకూడదన్న లక్ష్యంతో ఏర్పాట్లు చేస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రస్తుతం నియోజకవర్గంలో 28 వేల మందికి ఉదయం అల్పాహారం అందిస్తున్నా మన్నారు. దీంతో ప్రభుత్వ మిగతా2లో...

## బిసి రిజర్వేషన్లపై కాంగ్రెస్ ద్రోహం

- ● కాంగ్రెస్ పార్టీని ఎక్కడికక్కడ నిలదీస్తాం
- ● 42శాతం ఇవ్వకుండా దేశమంతా రాహుల్ ప్రయారం
- ● రాహుల్ బిసి వ్యతిరేకతను ఢిల్లీలోనే ఎండగడతాం
- ● వచ్చే పార్లమెంటులో దీనిపై రాహుల్ చర్చించాలి
- ● బిఆర్ఎస్ నేతల సమావేశంలో కెటిఆర్ వెల్లడి



**హైదరాబాద్,నవంబర్ 24:** బీసీ రిజర్వేషన్ల అంశంతో పాటు బీసీలకు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ద్రోహంపై ఆ పార్టీ తీరును ఎండగడతామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరించారు. ఎన్నికలకు ముందు బీసీ డిక్లరేషన్ పేరుతో ఇచ్చిన హామీలన్నిం టినీ తుంగలో తొక్కి, అడుగడుగునా బీసీలను మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీని ఎక్కడికక్కడ నిలదీస్తామని అన్నారు. తెలంగాణ బీసీలకు కాంగ్రెస్ పార్టీ నేత రాహుల్ గాంధీ చేసిన అన్యాయాన్ని ఢిల్లీలో ఎండగడ తామనికేటీఆర్ తెలిపారు. తెలంగాణ భవన్‌లో బీసీ ప్రజా ప్రతినిధులు, మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ సీనియర్ నేతలతో జరిగిన సమావేశంలో కేటీఆర్‌తో కలిసి హరీశ్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ.. తెలంగాణలో ఎలాంటి రిజర్వేషన్ల పెంపు జరగకముందే 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు తెలంగాణలో ఇచ్చినట్లు దేశవ్యా ప్తంగా చెప్పుకుంటూ తిరుగుతున్న రాహుల్ గాంధీ మిగతా2లో...

## మహిళా స్వయం సహాయక సంఘాలకు 304 కోట్లు

● విడుదలకు ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం ● అధికారులో డిప్యూటి సిఎం వీడియో కాన్ఫరెన్స్



**హైదరాబాద్,నవంబర్ 24:** రాష్ట్రంలో మహిళల ను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇప్పటికే మహాలక్ష్మీ పథకం ద్వారా మహిళలకు రాష్ట్రవ్యా ప్తంగా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పిం చింది. తాజాగా మహిళా స్వయం సహాయక సంఘాలకు తెలంగాణ ప్రభుత్వం మరో శు భవార్త చెప్పింది. ఈ మహిళా సంఘాలకు రూ. 304 కోట్ల వడ్డీ లేని రుణాలను ప్రభుత్వం విడు దల చేసింది. 3,57,098 గ్రామీణ మహిళా స్వయం సహాయక సంఘాల ఖాతాల్లో ఈ నిధుల ను జమ చేసింది. సోమవారం హైదరాబాద్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి సీతక్క ఆధ్వర్యంలో జిల్లా డీఆర్‌డీఏ మిగతా2లో...



## తమిళనాడులో ఘోర రోడ్డు ప్రమాదం

రెండు ప్రైవేట్ బస్సులు ఢీకొని ఆరుగురు దుర్మరణం

**చెన్నై, 24:** తమిళనా డులో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. తెనకాశీ-మదురై రోడ్డులో ఎదురెదురుగా వస్తున్న రెండు ప్రైవేటు బస్సులు ఒకదాన్నొకటి ఢీకొన్న ప్రమాదంలో ఆరుగురు మృతి చెందారు. మరో 28 మంది గాయపడ్డారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అంటున్నారు. మదురై నుంచి సెన్‌కొట్టాయ్ వెళ్తున్న ఓ ప్రైవేటు మిగతా2లో...

## త్వరలోనే పంచాయితీ ఎన్నికలు

● రెండుమూడు రోజుల్లో నోటిఫికేషన్ ● కొడంగల్ పర్యటనలో సిఎం రేవంత్ వెల్లడి



**కొడంగల్,నవంబర్ 24:** రాష్ట్రంలో త్వరలోనే సర్పంచ్ ఎన్నికలు రాబోతున్నాయని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. రెండు మూడు రోజుల్లో నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉందని తెలిపారు. అభివృద్ధిని అడ్డుకునేవాళ్లను ఈ ఎన్నికల్లో ఎన్నుకోవ ద్దని సూచించారు. అభివృద్ధి చేసే వారికే అండగా నిలవండి అని కోరారు.సర్పంచ్ ఎన్నికలు అత్యంత కీలకమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇందిరమ్మ రాజ్యాన్ని మహిళలు ఆశీర్వదించాలని కోరారు. సర్పంచ్ ఎన్నికల కోసం రాజకీయాలను పక్కనబెట్టా లని సూచించారు. అభివృద్ధి విషయంలో అంతా ఒక్కటే అని సంకేతమివ్వాలని సూచించారు. కొడంగల్ లో పర్యటన సందర్భంగా అక్షయ పాత్ర మిగతా2లో...

## ప్రభుత్వాసుపత్రుల్లో సౌకర్యాలు మృగ్యం

- వసతుల కల్పనకు కేంద్రం చర్యలు
- సక్రమంగా వినియోగించుకోని రాష్ట్ర ప్రభుత్వం
- జమ్మికుంటలో ఆధునిక వైద్య పరకరాలు ప్రారంభించిన బండి



**కరీంనగర్,నవంబర్ 24:** పేద ప్రజలు అత్యవసర చికిత్స కోసం ప్రభుత్వ ఆసు పత్రులను విశ్వసించి వస్తారని, ఆ నమ్మ కాన్ని పెంపొందించే దిశలో కేంద్ర ప్రభు త్వం చర్యలు తీసుకుంటుందని బండి సంజయ్ తెలిపారు. మిగతా2లో...

## కోకాపేటలో తిరగరాసిన రికార్డులు



2లో

## నేడు అయోధ్యలో ప్రధాని మోడీ పర్యటన

రామాలయంపై పతాకాన్ని ఆవిష్కరించనున్న మోడీ



**అయోధ్య,నవంబర్ 24:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మంగళవారం అయోధ్యలో పర్యటించను న్నారు. ఇక్కడి రామ జన్మభూమి మందిర్‌ను దర్శించనున్నా రు. రామాలయ నిర్మాణం పూర్తయినందుకు సంకేతంగా శ్రీరామజన్మ భూమి మందిర శిఖరంపై మిగతా2లో...

## ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్ ప్రమాణం

● ప్రమాణం చేయించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ● హాజరైన పలుదేశాల న్యాయమూర్తులు



**న్యూఢిల్లీ,నవంబర్ 24:** భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు 53వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్ ప్రమాణస్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్‌లో సోమవారం నాడు జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆయన చేత ప్రమాణస్వీకారం చేయించారు. ఆదివారంనాడు పదవీ విరమణ చేసిన సీజేఐ బిఆర్ గవాయ్ స్థానంలో జస్టిస్ సూర్యకాంత్ బాధ్యతలు స్వీకరించారు. 2027 ఫిబ్రవరి 9వ తేదీ వరకూ ఆయన ఈ పదవిలో కొనసాగనున్నారు. సీజేఐగా బాధ్యతలు చేపట్టిన తొలి హరియాణా వాసిగా జస్టిస్ సూర్యకాంత్ రికార్డు సృష్టించారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో తొలిసారిగా భూటాన్, కెన్యా, మలేసియా, మారిషస్, నేపాల్, శ్రీలంక దేశాల చీఫ్ జస్టిస్‌లు వారి కుటుంబ సభ్యులతో కలిసి హాజరుకావడం విశేషం. జస్టిస్ సూర్యకాంత్ 1962 ఫిబ్రవరి 10న హరియాణాలోని హిసార్‌లో ఓ మధ్యతరగతి కుటుంబంలో జన్మించారు. 1984లో రోహ్‌తక్‌లోని మహర్షి దయానంద్ యూనివర్శిటీ నుంచి న్యాయశాస్త్ర పట్టా పొందారు.మిగతా2లో...



## బాలీవుడ్ దిగ్గజ నటుడు ధర్మేంద్ర మృతి

- కొంతకాలంగా అనారోగ్యంతో చికిత్స

**ముంబై,నవంబర్ 24:** భారత సినిమా రంగానికి అపారమైన సేవలందించిన బాలీవుడ్ లెజెండరీ నటుడు ధర్మేంద్ర కన్నుమూశారు. సోమవారం ఉదయం ఆయన తుది శ్వాస విడిచారు. ఆయన మరణవార్త తెలుసు కున్న పలువురు సినీ ప్రముఖులు ధర్మేంద్ర నివాసానికి చేరుకుని నివాళి అర్పించారు. 89 ఏండ్ల ధర్మేంద్ర గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. మిగతా2లో...

# అన్ని రంగాల్లో పిల్లలు రాణించాలి

(మొదటి పేజీ తరువాయి)

పాఠశాలల్లో 5 వేల మంది విద్యార్థులు పెరిగారని చెప్పారు. సొంత నియోజకవర్గం కొడంగల్ పర్యటనకు వెళ్లిన రేవంత్ రెడ్డి.. అక్కడి అక్షయపాత్ర ఫౌండేషన్ కిచెన్‌ను పరిశీలించారు. మిడ్‌డే మీల్స్ కిచెన్ భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. అనంతరం బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. జీవితాల్లో మార్పు రావాలంటే పిల్లల్ని చదివించాలన్నారు. కొడంగల్‌లో రూ.5వేల కోట్లతో ఎడ్యుకేషన్ క్యాంపస్ నిర్మిస్తున్నాం. రాష్ట్రంలో తొలి సైనిక్ స్కూల్‌ను ఇక్కడే ఏర్పాటు చేయబోతున్నాం. 16 నెలల్లోగా కొడంగల్‌ను అంతర్జాతీయ ఎడ్యుకేషన్ హబ్‌గా తయారు చేస్తాం అని ప్రకటించారు. మహిళలు ఆత్మగౌరవంతో బతికేందుకు కృషి చేస్తున్నాం. రాష్ట్రంలోని ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం. మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నాం. వెయ్యి ఆర్టీసీ బస్సులకు వారిని యజమానులుగా చేశాం. సోలార్ పవర్ ప్లాంట్లు, పెట్రోల్ బంకులకు కూడా యజమానులను చేశాం అని వెల్లడించారు. అదానీ, అంబానీలతో పోటీపడేలా వారిని ప్రోత్సహిస్తున్నాం. మహిళా సంఘాల ఉత్పత్తులు అమెజాన్‌లో అమ్ముకునేలా ఏర్పాట్లు చేస్తున్నాం అని అన్నారు. మూడు నెలల్లో కొడంగల్‌లోని ప్రతి గ్రామానికి కృష్ణా నీళ్లు అందిస్తాం. లగచర్ల పారిశ్రామికవాడకు అంతర్జాతీయస్థాయి గుర్తింపు తీసుకొస్తాం.త్వరలో సర్పంచ్ ఎన్నికలు రాబోతున్నాయి. 3, 4 రోజుల్లో సర్పంచ్ ఎన్నికలకు నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉంది. అభివృద్ధికి మద్దతుగా ఉండేవారిని సర్పంచ్‌లుగా ఎన్నుకోవాలని రేవంత్ పిలుపునిచ్చారు. ప్రజలకు కోట్ల రూపాయలు ఇవ్వలేనని.. పిల్లలకు అంతకంటే విలువైన చదువు చెప్పించగలనని అన్నారు. చదువు జీవితాలను ఉన్నత స్థాయికి తీసుకెళ్తుందని అన్నారు. అందులో భాగంగా కొండంగల్ లో 5 వేల కోట్ల రూపాయలతో ఎడ్యుకేషన్ క్యాంపస్ నిర్మించుకున్నా మని ఈ సందర్భంగా గుర్తు చేశారు. సిఎం పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడంతో కొడంగల్ నియోజకవర్గ అభివృద్ధి పనులకు కొత్త ఊపు వచ్చింది. మొత్తం రూ.103 కోట్ల వ్యయంతో చేపట్టనున్న వివిధ కార్యక్రమాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని, పట్టణాభివృద్ధి నుంచి విద్య, సంక్షేమం వరకు అనేక రంగాల్లో ఈ పనులు ప్రారంభమవడంతో స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అలాగే కమ్యూనిటీ హాళ్లు, కిచెన్ షెడ్లు, కాంపౌండ్ వాల్స్ నిర్మాణానికి రూ.4.91 కోట్లు, సీసీ రోడ్లు , భూగర్భ డ్రైనేజ్ (జఉఆ) వ్యవస్థ అభివృద్ధికి రూ.4.45 కోట్లు ఖర్చు చేయనున్నారు. ఇప్పటికే నిర్మించిన అదనపు తరగతి గదులు, అంగన్‌వాడీ కేంద్రాలు, గ్రంథాలయ భవనాల ప్రారంభోత్సవం కూడా ఈ సందర్భంగా జరిగింది, వీటి కోసం రూ.2.95 కోట్లు వెచ్చించారు. కొడంగల్ పట్టణ అభివృద్ధి దిశగా అత్యంత కీలకంగా పరిగణిస్తున్న రోడ్డు విస్తరణ పనులకు ఒక్కటే రూ.60 కోట్లు కేటాయించగా, కొత్త గెస్ట్ హౌస్ నిర్మాణానికి రూ.5 కోట్లు మంజూరు చేశారు. కోస్గి వ్యవసాయ మార్కెట్‌లో చేపట్టనున్న అభివృద్ధి పనులకు రూ.4.50 కోట్లు మంజూరు చేయడం రైతులకు ఉపయోగకరంగా ఉండనుంది. ప్రాజెక్టులు కొడంగల్ నియోజకవర్గపు సామాజిక, ఆర్థిక అభివృద్ధికి ముఖ్య పాత్ర పోషిస్తాయని, ఈ ప్రాంత ప్రజల అవసరాలను తీర్చడంలో పెద్ద అడుగుగా నిలుస్తాయని అధికారులు పేర్కొన్నారు.

# బిసి రిజర్వేషన్లపై కాంగ్రెస్ ద్రోహం

(మొదటి పేజీ తరువాయి)

చేస్తున్న మోసాన్ని దేశ ప్రజల ముందు ఉంచుతామన్నారు. రాహుల్ గాంధీకి చిత్తశుద్ధి ఉంటే లోక్‌సభలో అపోజిషన్ లీడర్‌గా ఉన్న ఆయన వెంటనే ఈ అంశం పైన పార్లమెంటులో చర్చకు వచ్చేలా చూడాలన్నారు. ఒకవేళ కేంద్రంలోని బీజేపీ సహకరించకుంటే రాహుల్ గాంధీ ఎందుకు ఈ అంశాన్ని పార్లమెంట్‌లో లేవనెత్తరని ప్రశ్నించారు. రాహుల్ గాంధీకి నిజంగానే బీసీలపై, 42 శాతం రిజర్వేషన్ల అంశం పైన చిత్తశుద్ధి ఉంటే ప్రైవేట్ మెంబర్ బిల్లు సైతం ప్రవేశపెట్టవచ్చు కదా అని కేటీఆర్ ప్రశ్నించారు. ఈ అంశంపై రానున్న పార్లమెంట్ సమావేశాల్లో తెలంగాణ నుంచి ఎన్నికై ప్రాతినిధ్యం వహిస్తున్న బీజేపీ, కాంగ్రెస్ పార్టీ ఎంపీలు లోక్‌సభలో గళం లేవనెత్తాలన్నారు. బీజేపీ పదేపదే బీసీల మాట చెబుతుంది కానీ వారికి రిజర్వేషన్ల నుంచి మొదలుకొని నిధుల అమలు దాకా, ఓబీసీ సంక్షేమ శాఖ వరకు అన్ని అంశాల్లో ద్రోహం చేస్తున్నదని, బీజేపీ చేస్తున్న మోసాన్ని సైతం ప్రజలు గమనిస్తున్నారని కేటీఆర్ అన్నారు. స్థానిక సంస్థల రిజర్వేషన్ల చుట్టే మొత్తం అంశాన్ని తిప్పుతూ, కాంగ్రెస్ పార్టీ బీసీలకు ఎంతగానో ప్రయోజనం చేకూర్చే విద్య, ఉపాధి, ప్రభుత్వ కాంట్రాక్టులలో 42 శాతం రిజర్వేషన్ ఇచ్చే అంశాన్ని పక్కన పెట్టిందని కేటీఆర్ అన్నారు. దీంతోపాటు బీసీలకు బ్జడెట్‌లో సంవత్సరానికి ?20,000 కోట్ల రూపాయలు కేటాయిస్తామని చెప్పి దాని ఊసే ఎత్తడం లేదని కేటీఆర్ మండిపడ్డారు. వచ్చే బ్జడెట్‌లో 20వేల కోట్ల రూపాయల నిధులను కేటాయించేలా కాంగ్రెస్ పార్టీపై ఒత్తిడి తీసుకువస్తామని కేటీఆర్ తెలిపారు. బీసీలకు 42 శాతం స్థానిక సంస్థల రిజర్వేషన్లతో పాటు బీసీ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా చేస్తున్న మోసాన్ని గ్రామ స్థాయి వరకు వివిధ రూపాల్లో తీసుకువెళ్లాలని కేటీఆర్ పార్టీ శ్రేణులకు దిశానిర్దేశర చేశారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు చేపట్టవలసిన కార్యాచరణ పైన కేటీఆర్ పలు సూచనలు చేశారు.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బీసీ వర్గాలకు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు దేశంలోని ఏ ఇతర ప్రభుత్వ చరిత్రలో ఎప్పుడూ చేసిన దాఖలాలు లేవని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. ముఖ్యంగా కుల వృత్తులకు సహకారం అందించడం నుంచి మొదలుకొని విద్యారంగంలో ఏర్పాటుచేసిన విద్యా సంస్థల వరకు బీసీ వర్గాలకు కేసీఆర్ చేసిన మేలును తెలంగాణలోని బీసీలు గుర్తుంచుకున్నారని, వారంతా కేసీఆర్ వెంటే ఉన్నారని తెలిపారు.ఈ సమావేశంలో ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రవణ్.. కాంగ్రెస్ పార్టీ 42 శాతం రిజర్వేషన్ల పేరుతో చేస్తున్న మోసంపై ఒక పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ బీసీలకు చేస్తున్న మోసాన్ని పార్టీ నేతలంతా ప్రజల్లోకి తీసుకువెళ్తారని తెలియజేశారు. ఇందుకు సంబంధించిన కార్యాచరణను త్వరలోనే పార్టీకి అందజేస్తామని తెలిపారు.ఈ సమావేశంలో శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్, శాసన మండలి ప్రతిపక్ష నేత మధుసూదనా చారి, మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్, గంగుల కమలాకర్, జోగు రామన్న, మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ పాల్గొన్నారు.

# మహిళా స్వయం సహాయక సంఘాలకు 304 కోట్లు

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించారు. మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా ఈ నిధులను మహిళలకు అందచేయనున్నారు. నియోజక వర్గాల వారీగా కార్యక్రమం జరుగుతుందని డిప్యూటి సిఎం భట్టి వెల్లడించారు. ములుగు జిల్లా పర్యటనలో ఉన్న మంత్రి సీతక్క.. ఏటూరు నాగారం నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. సీతక్క మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా పక్షపాతి అని తెలిపారు. ఆడబిడ్డలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు వేల కోట్ల రూపాయల నిధులను సమకూరుస్తున్నామని చెప్పారు. మహిళా సంఘాలకు వడ్డీ భారం లేకుండా ప్రభుత్వమే వాటిని చెల్లిస్తోందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం మహిళా సంఘాలకు రూ. 3,500 కోట్ల వడ్డీలను ఎగవేసిం దంటూ బీఆర్ఎస్ పార్టీపై ఈ సందర్భంగా సీతక్క మండిపడ్డారు. అంతే కాకుండా స్వయం సహాయక సంఘాల్లోని మహిళల పొదుపు సొమ్మును సైతం గత ప్రభుత్వం కాజేసిందని విమర్శించారు. అక్కా చెలెమ్మల కష్టార్జితమైన అభయహస్తం నిధులను కూడా ప్రభుత్వం మింగేసిందన్నారు. కానీ తమ ప్రజా ప్రభుత్వం మహిళల సాధికారత కోసం ఎన్నో పథకా లను ప్రారం భించిందని గుర్తు చేశారు. మహిళలకు నిధులను సమీకరించడమే కాదు.. ఈ వడ్డీలను కూడా సకాలంలో చెల్లిస్తున్నామని చెప్పారు. ఆడబిడ్డల కష్టాన్ని కాజేసి కన్నీళ్ళకు కారణమైన బీఆర్ఎస్ పెద్దలకు మహిళా సంక్షేమంపై మాట్లాడే నైతిక హక్కు లేదంటూ ఆ పార్టీ నేతలకు సూచించారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రతి ఏడాది రూ. 25 వేల కోట్లు తగ్గకుండా బ్యాంక్ లింకేజీ రుణాలను తెలంగాణ అందిస్తుందని సీతక్క వివరించారు. ఈ సంఘాలకు క్రమం తప్పకుండా వడ్డీ లేని రుణాలను ప్రభుత్వం అందిస్తుంది. తాజాగా రూ. 304 కోట్లు నిధులను ప్రభుత్వం విడుదల చేసింది. మహిళా సంఘాల ఖాతాల్లో ఈ నిధులు జమ అయినాయి.

# ప్రభుత్వాసుపత్రుల్లో సౌకర్యాలు మృగ్యం

(మొదటి పేజీ తరువాయి)

కోటి యాభై లక్షల రూపాయల సిఎస్సార్ నిధులతో కొనుగోలు చేసిన అత్యాధునిక వైద్య పరికరాలను కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవల బలోపేతంపై పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం ప్రభుత్వ ఆసుపత్రుల్లో సరైన సౌకర్యాలు లేక పేదలకు నమ్మకం తగ్గిపోతున్నదని, ఈ పరిస్థితిని మార్చడానికి కేంద్రం కట్టుబడి ఉందని తెలిపారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో ఇప్పటివరకు సిఎస్సార్ నిధుల ద్వారా ఐదు కోట్ల రూపాయలు అందజేసి ఆధునిక పరికరాలను తీసుకురావడంలో విజయవంతమయ్యామని చెప్పారు. ఆసుపత్రిలో పోస్టుమార్టం రూమ్, ఎక్స్?రే మిషన్‌తో పాటు అవసరమైన ఇతర పరికరాలను ఎంపీ నిధుల ద్వారా త్వరలోనే అందజేస్తామని హామీ ఇచ్చారు. పరికరాల లేమి పేరుతో పేద రోగులను కరీంనగర్ ప్రభుత్వాసుపత్రికి రిఫర్ చేయొద్దని వైద్యులకు సూచించారు. సేవా దృక్పథంతో పనిచేస్తే ప్రజల్లో ప్రభుత్వ ఆసుపత్రులపై మంచి విశ్వాసం ఏర్పడుతుందని అన్నారు. రాష్ట్రంలోని చెక్‌డ్యాంల నిర్మాణంలో భారీ అవినీతి జరిగిందని బండి సంజయ్ ఆరోపించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం కాంట్రాక్టర్ల వద్ద నుంచి కమీషన్లు తీసుకుందని, ప్రణాళిక లేకుండా చెక్‌డ్యాంలను నిర్మించారని పేర్కొన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్న కాంట్రాక్టర్లు ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో కూడా కొనసాగుతున్నారని అన్నారు. చెక్‌డ్యాంలపై విచారణ జరిపించి అవినీతి నిర్ధారణ అయితే కాంట్రాక్టర్ల నుంచి నిధులు రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. జమ్మికుంట రైల్వే స్టేషన్‌ను పూర్తిగా ఆధునీకరించేందుకు త్వరలో ప్రపోజల్స్ పంపుతామని, జమ్మికుంటలో స్టేడియం నిర్మాణం కోసం నిధులు కేటాయిస్తామని బండి సంజయ్ ప్రకటించారు.


# సనత్‌నగర్ ఇఎస్ఐ ఆస్పత్రిలో ప్రమాదం

**• సెంట్రింగ్ కూలి ముగ్గురు కార్మికుల దుర్మరణం**

**హైదరాబాద్,నవంబర్ 24:** సనత్‌నగర్ ఈఎస్ఐ ఆసుపత్రిలో సోమవారం ప్రమాదం జరిగింది. భవనం మరమ్మతులు చేస్తుండగా.. సెంట్రింగ్ కుప్పకూలింది. శ్లాబ్ పెచ్చులు మీద పడడంతో ముగ్గురు కార్మికులు మరణించారు.

# కోకాపేటలో తిరగరాసిన రికార్డులు

**• ఎకరం ధర రూ.137.25 కోట్లు**



**హైదరాబాద్,నవంబర్ 24:** హైదరాబాద్ కోకాపేటలో ప్లాట్లు రికార్డు ధర పలికాయి. నియోపోలిస్ దగ్గర రికార్డు స్థాయిలో ప్లాట్లు అమ్ముడుపోయినట్లు తెలుస్తోంది. ఎకరం ధర రూ.137.25 కోట్లు పలికి రికార్డు సృష్టించింది. గత రికార్డులను ఇది తిరగరాసింది. అధికారులు ప్లాట్ నెంబర్ 17, 18కి ఈ వేలం నిర్వహించారు. అధికారిక సమాచారం ప్రకారం.. ప్లాట్ నెం. 17లో 4.59 ఎకరాలు ఉండగా ఈ వేలంలో ఎకరానికి రూ. 136.50 కోట్లు పలికింది. ప్లాట్ నెం 18లో 5.31 ఎకరాలు ఉండగా ఎకరానికి రూ.137.25 కోట్లు పలికింది. వేలంలో 9.90 ఎకరాలకుగాను ఊఓఆంకి రూ.1,355.33 కోట్లు ఆదాయం వచ్చినట్లు తెలుస్తోంది. కోకాపేటలో మిగిలిన భూములను నవంబర్ 28వ తేదీన అధికారులు వేలం వేయనున్నారు.కాగా, నియోపోలీస్ లేఅవుట్‌లో అంతర్జాతీయ స్థాయి సౌకర్యాలు అందుబాటులో ఉండటంతో దిగ్గజ రియల్ ఎస్టేట్ సంస్థలు పెద్ద ఎత్తున పోటీపడుతున్నాయి. అంతేకాకుండా, ఇక్కడ ఎన్ని అంతస్తులు నిర్మించాలన్న దానిపై పరిమితి కూడా లేదని తెలుస్తోంది.

# నేడు అయోధ్యలో ప్రధాని మోడీ పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

పతాకాన్ని ఆయన ఆవిష్కరిస్తారు. ఈ ఘట్టం దేశ సామాజిక-సాంస్కృతిక-ఆధ్యాత్మిక ప్రయాణంలో మరో మైలురాయిగా పేర్కొంటున్నారు. ఇదేరోజు మార్గశిర మాసంలోని శుక్లపక్షంలో వచ్చే పంచమి కావడం, ఇదే అభిజిత్ ముహూర్తంలో సీతారాముల వివాహ పంచమి కూడా కావడం విశేషం. సిక్కుల తొమ్మిదవ గురువు గురుతేజ్ బహదూర్ ఆత్మబలిదాన దినోత్సం కూడా ఇదే రోజు వస్తోంది. 17వ శతాబ్దంలో అయోధ్యలో గురుతేజ్ బహదూర్ 48 గంటల సేపు ధ్యానం చేశారు. ప్రధానమంత్రి మంగళవారం ఉదయం 10 గంటలకు వశిష్ట, విశ్వామిత్ర, అగస్త్య, వాల్మీకి, దేవి అహల్య, నిషదరాజు గుహుడు, శబరి మాత మందిరాలతో కూడిన సప్తమందిర్‌ను దర్శిస్తారు. 11 గంటలకు శేషావతార్ మందిర్, మాతా అన్నపూర్ణ మందిరాలను దర్శించుకుంటారు. రామ దర్బార్ గర్భగృహం, రామలీలా గర్భగృహంలో పూజల్లో పాల్గొంటారు. మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో శ్రీ రామజన్మ భూమి మందిర్ శిఖరంపై కాషాయం రంగు పతాకాన్ని ప్రధాని ఆవిష్కరిస్తారు. ఈ సందర్భంగా రామరాజ్యం ఆదర్శాలు, జాతీయ సమైక్యత, భారతదేశ సమున్నత వారసత్వంపై ప్రధాని ప్రసంగిస్తారు. రామమందిరానికి సహాయం చేసిన దాతలను ఈ వేడుకలకు అధికారికంగా ఆహ్వానించనున్నట్టు ట్రస్ట్ ఇప్పటికే ప్రకటించింది. దేశం నలుమూలల నుంచి సుమారు 8000 మంది ఆహ్వానితులు ఈ ధ్వజారోహణ కార్యక్రమంలో పాల్గొంటారని అంచనా వేస్తున్నారు.

# బాలీవుడ్ దిగ్గజ నటుడు ధర్మేంద్ర మృతి

(మొదటి పేజీ తరువాయి)

పది రోజుల క్రితం ముంబై లోని క్యాండి ఆస్పత్రిలో చేరి చికిత్స పొందారు. అప్పటినుంచి ఆయన ఆరోగ్యంపై రకరకాలుగా వార్తలు వచ్చాయి. ఇప్పటి వరకూ ధర్మేంద్ర వెంటిలేటర్‌పై ఉన్నారంటూ జాతీయ మీడియాలో వరుస కథనాలు వచ్చాయి. ఆరోగ్యం క్షీణించడంతో తుదిశ్వాస విడిచినట్లు తెలుస్తోంది.1958లో దిల్ బీ తేరా హమ్ బీ తేరే చిత్రంతో తెరంగేట్రం చేసిన ధర్మేంద్ర, తన కెరీర్‌లో 'షోలే', 'చుప్కే చుప్కే', 'ధర్మ్ వీర్', 'సీతా ఔర్ గీత', 'యాదోం కి బారాత్' వంటి ఎన్నో క్లాసిక్ సినిమాలతో అభిమానుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. స్క్రీన్‌పై తన పవర్‌ఫుల్ డైలాగ్ డెలివరీ, మాస్ అప్పీల్, అద్భుతమైన స్టైల్‌తో ఆయనకు అభిమానులు 'హీ-మ్యాన్ ఆఫ్ బాలీవుడ్' అనే బిరుదు ఇచ్చారు. ధర్మేంద్ర నటించిన తాజా చిత్రం 'ఇక్కీస్ విడుదలకు సిద్ధమవుతోంది. ఇది పరమవీర చక్ర గ్రహీత లెఫ్టినెంట్ అరుణ్ ఖేతర్‌పాల్ జీవితకథ ఆధారంగా రూపొందిన చిత్రం. ఇందులో ఆయన హీరో తండ్రి పాత్రలో కనిపించనున్నారు. ఈ చిత్రం డిసెంబర్ 25న విడుదల కానుంది. ఇదిలావుంటే బాలీవుడ్ స్టార్ ధర్మేంద్ర అంత్యక్రియలను అత్యంత గోప్యంగా నిర్వహించారు.

# ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్ ప్రమాణం

(మొదటి పేజీ తరువాయి)

2004 జనవరి 9న పంజాబ్, హర్యానా హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2018లో హిమాచల్ ప్రదేశ్ హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా నియమితులయ్యారు. 2019 మే 24న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. వివిధ ధర్మాసనాల్లో పలు కీలక తీర్పుల్లో ఆయన భాగమ య్యారు. 370వ అధికరణను రద్దు చేస్తూ చారిత్రక తీర్పు ఇచ్చిన ధర్మసనంలో ఉన్నారు. బిహార్ ఎన్నికల జాబితా రివిజన్, పెగాసస్ స్పైవేర్ తీర్పులు కూడా ఉన్నాయి.

# తమిళనాడులో ఘోర రోడ్డు ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

బస్సు.. తెన్‌కాశీ నుంచి వస్తోన్న మరో బస్సును బలంగా ఢీకొట్టింది. ప్రమాదం దాటికి రెండు బస్సులు తీవ్రంగా ధ్వంసమ య్యాయి. ఈ సమాచారం అందుకున్న పోలీసులు, రెస్క్యూ సిబ్బంది వెంటనే అక్కడికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. అతివేగం,నిర్లక్ష్యపు డ్రైవింగే ప్రమాదానికి కారణమై ఉండొచ్చని పోలీసులు ప్రాథమికం గా నిర్ధరించారు. క్షతగాత్రులను వెంటనే చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. వీరిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్నామని, సీసీటీవీ ఫుటేజ్‌లను సేకరిస్తున్నామని తెలిపారు. ప్రమాదంపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సానుభూతి ప్రకటించారు.

# మరో 15మంది మావోల లొంగుబాటు

**రాయ్‌పూర్,నవంబర్ 24:** మావోయిస్ట్ ల లొంగుబాటు కొనసాగుతోంది తాజాగా ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లా ఎస్పీ కిరణ్ చవాన్ ఎదుట 15 మంది కీలక మావోయిస్టులు లొంగిపోయారు. వీరిలో ఐదుగురు మహిళలు, 10 మంది పురుషులు ఉన్నారు. లొంగిపోయిన వారిలో పీఎల్‌జీఏ (పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ) నంబర్ వన్ బెటాలియన్‌లో చురుగ్గా పని చేస్తున్న నలుగురు ఉన్నట్లు ఎస్పీ వెల్లడించారు. లొంగిపోయిన మావోయిస్టులపై రూ.40 లక్షల రివార్డు ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. అజ్ఞాతంలో ఉన్న మిగతా మావోయిస్టులు కూడా హింసా మార్గాన్ని వీడి లొంగిపోవాలని పిలుపునిచ్చారు.

# త్వరలోనే పంచాయితీ ఎన్నికలు

(మొదటి పేజీ తరువాయి)

కిచెన్‌కు సీఎం రేవంత్ రెడ్డి భూమిపూజ చేశారు. అలాగే రూ.103కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థా పన చేశారు. ఇందిరా మహిళా శక్తి ఆధ్వర్యంలో ప్లలె వెలుగు బస్సును ప్రారంభించారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. రూ.5వేల కోట్లతో కొడంగల్‌లో ఎడ్యుకేషన్ క్యాంపస్ నిర్మిస్తా మని.. రాష్ట్రం నలుమూలల నుంచి చదువు కోసం కొడంగల్‌కు వచ్చేలా చేస్తామని హామీ ఇచ్చారు. కొడంగల్‌ను అంతర్జాతీయ ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఢిల్లీకి నోయిడా తరహాలో కొడంగల్ మారబోతోందని పేర్కొన్నారు.

# తిరుమల భక్తుల విశ్వాసం దెబ్బతీసిన వైకాపా

**• ఎక్స్ వేదికగా వార్తను పోస్ట్ చేసిన పవన్ కళ్యాణ్**

**అమరావతి,నవంబర్ 24:** వైకాపా ప్రభుత్వంలో టిటిడిబోర్డు, అధికారులు భక్తుల హృదయాలను విచ్ఛిన్నం చేశారని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ఆవేదన వ్యక్తం చేశారు. తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీపై ఓ ఆంగ్ల పత్రికలో వచ్చిన వార్తను ఆయన ఎక్స్ వేదికగా పంచుకున్నారు. అప్పట్లో 20 కోట్ల కల్తీ లడ్డూలు విక్రయించారని ఆ వార్తలో పేర్కొన్నట్లు చెప్పారు. తిరుమల కేవలం ఆలయం కాదు.. మన భక్తికి మూలం. ఎంతో భక్తిభావంతో అక్కడికి వెళ్తాం. 2019-24 మధ్య రోజుకు 60వేల మంది చొప్పున దాదాపు 10.97 కోట్ల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. వీరిలో రాష్ట్రపతి, ప్రధానితో పాటు రాజ్యాంగబద్ధమైన పదవులు చేపట్టినవారు, వివిధ రంగాల ప్రముఖులూ ఉన్నారు.

# రూపాయలు 93.6లక్షల నిధులతో సీసీ రోడ్ల నిర్మాణానికి భూమిపూజ



**బోథ్, నవంబర్, 24(%ణణ%9వార్త):-** తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రిని మర్యాద పూర్వకంగా సోమవారం రోజు కాంగ్రెస్ నాయకులు తుల అరుణ్ నివాసానికి ఆహ్వానం పలికి చాలువకప్పి సత్కరించారు. అనంతరం సొనాల మండల కేంద్రంలో సీసీ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ నిదులు రూపాయలు 93.6 ఎన్ ఆర్ ఈ జి ఎస్ ద్వారా మంజూరు అయినవి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథు లుగా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్,కాంగ్రెస్ పార్టీ బోథ్ నియోజకవర్గం ఇంచార్జ్ ఆడే గజేందర్లు హాజరవగా, ఇక్కడ ఏర్పాటు చేసిన సదస్సు కు సభాధ్యక్షులు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ వ్యవహారించారు.

# రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్ ను కలిసిన డీసీసీ అధ్యక్షుడు ఇటీవల ఎన్నికైన ఏలే మల్లికార్జున్



**బాన్సువాడ,నవంబర్ 24(డిడి9 వార్త):** కామారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షుడిగా ఇటీవల ఎన్నికైన ఏలే మల్లికార్జున్ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ భేటీ ద్వారా ప్రాంతీయ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో సమన్వయం, స్థానిక రాజకీయ అంశాలపై చర్చ జరిపి, పార్టీ సమితి బలపరిచే దిశగా ముందడుగు వేయాలని కలసి నిర్ణయించుకున్నారు. ఏలే మల్లికార్జున్ తమ నియామకం తర్వాత తొలిసారిగా ప్రభుత్వ/పార్టీ అధినేతతో భేటీ కాబట్టి, పార్టీ కార్యకర్తలలో ఉత్సాహం గా కనిపించిందని పార్టీ వర్గాలు పేర్కొన్నాయి.

# ప్రజావాణిలో 84 దరఖాస్తులు

**కామారెడ్డి,నవంబర్ 24(డిడి9 వార్త):** ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా, కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల విభాగానికి 84 దరఖాస్తులు వచ్చినట్లు అదనపు కలెక్టర్ విక్టర్ తెలిపారు. అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ, ఈ దరఖాస్తులు వివిధ శాఖలకు సంబంధించిన సమస్యలపై వచ్చినవి అని, వాటిని సంబంధిత అధికారులకు అందించి తక్షణమే పరిష్కారం చేయాలని ఆదేశించారు.

# ఆసరా పెన్షన్ హామీ అమలు చేయాలి



**నిజమాబాద్, నవంబర్ 24(డీడీ9 వార్త) :** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికల సమయంలో ఆసరా పెన్షన్ పెంచుతామని ఇచ్చిన హామీని నెరవేర్చాలని కోరుతూ నిజామాబాద్ కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజావాణిలో ఆమ్ ఆద్మీ పార్టీ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు సమీర్ హైమద్ సోమవారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతో...తెలంగాణ రాష్ట్రంలో పేదలకు భరోసాగా ఉన్న ఆసరా చేయూత పెన్షన్ పథకం అమలులో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ తమ మేనిఫెస్టోలో హామీ ఇచ్చినట్లుగా, వృద్ధాప్య పింఛన్‌ను ?2 నుండి ?4 వేలకు, దివ్యాంగుల పింఛన్‌ను ?4 నుండి ?6 వేలకు పెంచే హామీ ఇప్పటికీ అమలు కాలేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అనేక జిల్లాలలో పింఛన్ బకాయిలు విడుదల కాకపోవడంతో వృద్ధులు, దివ్యాంగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దాదాపు 30 లక్షలకు పైగా నూతన ఆసరా దరఖాస్తుదారులు పింఛన్ మంజూరు కోసం కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా, అనేక చోట్ల దరఖాస్తులను సైతం స్వీకరించకపోవడం ఆందోళనకరం అన్నారు. అర్హులైన పౌరులు గౌరవంతో జీవించడానికి ఈ పింఛన్ ఎంత ముఖ్యమో ప్రభుత్వం గుర్తించి, వృద్ధాప్యం, వైకల్యం, ఆర్థిక నిస్సహాయతలో ఉన్న ఈ వర్గాల సమస్యలను మానవీయ దృక్పథంతో పరిశీలించి, అర్హులైన లబ్ధిదారులకు ఆసరా పెన్షన్‌ను తక్షణమే విడుదల చేయవలసిందిగా ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ తరపున ప్రభుత్వాన్ని ఆయన కోరారు.

# జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కొత్త ఏఓగా సుమంత్



**నిజమాబాద్, నవంబర్ 24(డీడీ9 వార్త) :** నిజామాబాద్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ పరిపాలన అధికారిగా గ్రూప్-1 కేటగిరీకి చెందిన సుమంత్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా వైద్యాధికారి కార్యాలయంలోని తన ఛాంబర్‌లో ఆయన జిల్లా వైద్యాధికారి రాజశ్రీ ఆధ్వర్యంలో పదవీ బాధ్యతలు చేపట్టారు. సుమంత్ నియామకం ద్వారా జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల పరిపాలన, ఆర్థిక వ్యవహారాల పర్యవేక్షణ, వైద్య సిబ్బంది నిర్వహణ మెరుగుపడనున్నాయి. ప్రభుత్వ ఆరోగ్య పథకాలను సమర్థవంతంగా అమలు చేయడంలో వైద్య సేవలను ప్రజలకు మరింత అందుబాటులోకి తీసుకురావడంలో తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా సుమంత్ తెలిపారు.

# విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన కానిస్టేబుళ్ల కుటుంబాలకు కోటి రూపాయల ఇన్సూరెన్స్ సాయం





**కామారెడ్డి,నవంబర్ 24(డిడి9 వార్త):** జిల్లా పోలీస్ అధికారులు విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన కానిస్టేబుళ్ల కుటుంబాలకు ఆర్థిక భరోసా అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ యం. రాజేష్ చంద్ర %ఖూా% గారు, ఎస్బిఐ రీజినల్ మేనేజర్, మరియు ఇతర అధికారులు జిల్లా పోలీస్ కార్యాలయంలో పాల్గొని ప్రతి కుటుంబానికి రూ. 1 కోటి ఇన్సూరెన్స్ చెక్కులను అందజేశారు. మార్చ్ నెలలో గాంధారి పోలీస్ స్టేషన్కు చెందిన కానిస్టేబుల్ వడ్ల రవికుమార్ రాత్రి విధుల్లో ఉన్నప్పుడు రోడ్డు ప్రమాదంలో మరణించారు. అదే విధంగా, ఏప్రిల్ నెలలో పిట్లం పోలీస్ స్టేషన్కు చెందిన కానిస్టేబుల్ కె. భూచ్చయ్య చారి కూడా రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర మాట్లాడుతూ, పోలీస్ సిబ్బంది తమ జీత ఖాతాలను పోలీస్ సాలరీ ప్యాకేజీకి మార్చుకోవడం అత్యంత అవసరమని, అనుకోని పరిస్థితుల్లో కుటుంబాలకు ఆర్థిక భరోసా అందించడంలో ఈ ప్యాకేజీ ఎంతో సహాయపడుతుందని చెప్పారు. ఇన్సూరెన్స్ మొత్తాన్ని పిల్లల విద్యా అవసరాలు, కుటుంబ అవసరాలకు సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. ఇద్దరు కానిస్టేబుళ్ల సేవలను స్మరిస్తూ, వారి కుటుంబాల భవిష్యత్తు భద్రత కోసం పోలీస్ శాఖ అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ముఖ్యంగా, స్వర్గీయ రవికుమార్ భార్య సౌఖ్యని కేవలం రెండు నెలల్లోనే డిపిఓలో జూనియర్ అసిస్టెంట్గా నియమించినట్లు తెలిపారు. రవికుమార్ భార్య సౌఖ్య మరియు భూచ్చయ్య చారి భార్య రుక్మిణి ఎస్బిఐ బ్యాంక్ ద్వారా అందిన ఆర్థిక సహాయానికి జిల్లా ఎస్పీ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ కె. నరసింహ రెడ్డి, ఎస్బిఐ బ్యాంక్ అధికారులు, జిల్లా పోలీస్ కార్యాలయల అడ్మినిస్ట్రేటివ్ అధికారి కె. లింగనాయక్, సూపరింటెండెంట్ ఎస్.కే. జమీల్ అలీ, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ మధుసూధన్ మరియు జూనియర్ అసిస్టెంట్ అపూర్వ పాల్గొన్నారు.

# విద్యార్థి మృతిపై సమగ్రవిచారణ జరపాలి

**- హాస్టల్ సిబ్బందిపై వెంటనే చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల నాయకుల డిమాండ్.**





**బాన్సువాడ,నవంబర్ 24(డిడి9 వార్త):** చందూర్ మండలం ఘన్పూర్ గ్రామంలోని బాలుర మైనారిటీ గురుకులంలో, 10వ తరగతి విద్యార్థి రాత్రి ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటనపై నిరసనగా పిడిఎస్యూ స్టూడెంట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు యన్. బాల్ రాజ్ మాట్లాడుతూ, రాష్ట్రంలో గత రెండు సంవత్సరాలుగా గురుకులల్లో విద్యార్థుల ఆత్మహత్యలు తరచుగా జరుగుతున్నాయని, కానీ హాస్టల్ సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోకపోవడం వల్ల నిర్లక్ష్యం కొనసాగుతోందని పేర్కొన్నారు. నైట్ డ్యూటీ వార్డెన్స్ విద్యార్థుల వ్యవహారాలను గమనించకుండా, రాత్రి 11 గంటల తర్వాత నిద్రపోవడం మరియు ఉదయం మెల్లగా లేచే వ్యవహారం దారుణానికి కార ణమని అన్నారు. అందువలన విద్యార్థి మృతిపై వెంటనే సమగ్ర విచారణ జరపాలని, కుటుంబానికి న్యాయం అందించాలని మరియు హాస్టల్ సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని పిడిఎస్యూ డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో ఏఐఎస్బి జిల్లా అధ్యక్షులు డి. నాగరాజు, నాయకులు రాజన్న, టిఎస్పి జిల్లా అధ్యక్షులు మావురం శ్రీకాంత్, ఏబివిపి జిల్లా కన్వీనర్ బాలకృష్ణ వినయ్, పిడిఎస్యూ వర్ని నాయకులు కార్తీక్ మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమిపూజ చేసిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్





**కామారెడ్డి,నవంబర్ 24(డిడి9 వార్త)** కామారెడ్డి జిల్లా నస్రుల్లాబాద్ మండలం బొప్పాస్‌పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద లబ్ధిదారుడు నిర్మించుకోనున్న ఇంటి నిర్మాణానికి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సోమవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం అమలు చేస్తున్న గృహలక్ష్మి %-%ఇందిరమ్మ ఇళ్ల పథకం పేదల గృహ కలలను సాకారం చేస్తున్నదని తెలిపారు. లబ్ధిదారులకు నాణ్యతకు లోటు లేకుండా ఇళ్లు నిర్మించేందుకు అధికారులు పర్యవేక్షణను మరింత బలోపేతం చేయాలని ఆదేశించారు. గ్రామంలో సామాజిక వసతుల అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపడుతున్నట్టు వెల్లడించారు. లబ్ధిదారులు భూమిపూజ అనంతరం పనులను వేగవంతంగా ప్రారంభించి, సమయానికే పూర్తి చేసుకోవాలని సూచించారు. భూమిపూజ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కిరణ్మయి, ఎంఆర్ఓ సువర్ణ, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు

# ఘనంగా నస్రుల్లాబాద్‌లో ఇందిరమ్మ చీరల పంపిణీ













**కామారెడ్డి,నవంబర్ 24(డిడి9 వార్త):** తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన "కోటి మందికి కోటి చీరలు" కార్యక్రమం లో భాగంగా కామారెడ్డి జిల్లా నస్రుల్లాబాద్ మండలంలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీ సురేష్ శెట్కర్, జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, ఎంఎల్ఏ పోచారం శ్రీనివాసరెడ్డి, ఆగ్రో ఇండస్ట్రీ ప్రతినిధి కాసుల బాలరాజు హాజరయ్యారు. కార్యక్రమం ఆరంభంలో మహిళలను ఉద్దేశించి "ఆలయన వెలసిన ఆ దేవుని రీతి %-% ఇల్లాలే ఈ జగతికి జీవన జ్యోతి" అనే గీతాన్ని వినిపించారు. అనంతరం అతిథులు మహిళలకు సాంప్రదాయబద్ధంగా బొట్టు పెట్టి, చీరలు, శాలువాలు అందజేశారు. ఈ సందర్భంగా మహిళలందరికీ ప్రత్యేక భోజన వసతులు ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ, ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని, జిల్లాలోని వివిధ మండలాలకు మొత్తం 48,000 చీరలు కేటాయించడంతో వేలాది మహిళలు లబ్ధి పొందుతున్నారని తెలిపారు. మహిళల శ్రేయస్సు, స్వయంసమృద్ధి, ఆర్థిక సాధికారత కోసం ప్రభుత్వం పలు పథకాలను అమలు చేస్తోందని, స్త్రీ శక్తిని బలోపేతం చేసే దిశగా ఇంకా ఎన్నో కార్యక్రమాలు అమలులో ఉన్నాయని పేర్కొన్నారు. మహిళా సంఘాలు, స్వయం సహాయ సంఘాలకు రుణాలు, శిక్షణలు, ఉపాధి అవకాశాల కల్పనలో ప్రభుత్వం ముందుంది అని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధిలో మహిళల భాగస్వామ్యం అత్యంత కీలకమని వారు అన్నారు. కార్యక్రమంలో బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నస్రుల్లాబాద్ మండలంలో నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభం









**కామారెడ్డి,నవంబర్ 24(డిడి9 వార్త):** కామారెడ్డి జిల్లా నస్రుల్లాబాద్ మండలంలో సోమవారం కొత్తగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను ఎంపీ సురేష్ షెట్కార్, జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి, అగ్రో ఇండస్ట్రీ ప్రతినిధి కాసుల బాలరాజు తదితర ప్రజాప్రతినిధులు ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ, రూ. 1 కోటి 43 లక్షల వ్యయంతో ఈ ఆధునిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రం నిర్మించబడిందని తెలిపారు. గ్రామీణ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్లో భాగంగా ఈ సదుపాయం ఏర్పాటు చేయబడిందని అన్నారు. అత్యవసర వైద్యం, ప్రసూతి సేవలు, సాధారణ చికిత్సలు, ప్రయోగశాల సౌకర్యాలు ఈ కేంద్రంలో అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, ప్రజారోగ్య రంగాన్ని బలోపేతం చేయడం ప్రభుత్వం యొక్క ప్రాధాన్య లక్ష్యమని, ఈ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ప్రారంభంతో స్థానికులకు మెరుగైన ఆరోగ్య సేవలు మరింత చేరువ అవుతాయని తెలిపారు. తల్లులను ఉద్దేశించి మాట్లాడుతూ, బిడ్డల ఆరోగ్యం తల్లుల చేతుల్లోనే ఉంటుందని, పరిశుభ్రమైన పరిసరాలు, సరైన పౌష్టికాహారం చాలా అవసరమని చెప్పారు. గర్భధా రణ సమయంలో పౌష్టికాహారం తప్పనిసరిగా తీసుకోవాలని, పుట్టిన వెంటనే ముర్రుపాలను అందించాలని సూచించారు. రోగాలు వచ్చిన తర్వాత భారీ ఖర్చులు పెట్టడం కంటే, ముందస్తు జాగ్రత్తలతో రోగాలను నివారించడం మంచిదని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కిరణ్మయి, డిఎమ్ఎచ్వో విద్య, జిల్లా అధికారులు, వైద్య సిబ్బంది, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# చందూరు మైనార్టీ గురుకులలో విషాదం





**బాన్సువాడ, నవంబర్ 24(డిడి9 వార్త):** నిజామాబాద్ జిల్లా చందూరు మండల కేంద్రంలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో దుర్ఘటన చోటుచేసుకుంది. నిజామాబాద్‌కు చెందిన 10వ తరగతి విద్యార్థి షేక్ మూస హాస్టల్‌లో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. శుక్రవారం ఆధార్ అప్డేట్ కోసం ఇంటికి వెళ్లిన విద్యార్థి, శనివారం సాయంత్రం తిరిగి స్కూల్‌కు చేరుకున్నట్లు సమాచారం. అనంతరం రాత్రి హాస్టల్‌లోని రేకుల షెడ్ వద్ద ఆత్మహత్యకు ప్రయత్నించినట్లు పోలీసులు తెలిపారు. పాఠశాలలో మొత్తం 258 మంది విద్యార్థులు ఉన్నారని అధికారులు వెల్లడించారు. ఘటన సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని, మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం నిజామాబాద్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఆత్మహత్యకు గల కారణాలను తెలుసుకునేందుకు దర్యాప్తు జరుపుతున్నామని పోలీసులు తెలిపారు. ఇదిలా ఉండగా, విద్యార్థి సంఘాలు స్కూల్ గేట్ ముందు నిరసన చేపట్టి, బాధిత విద్యార్థికి న్యాయం చేయాలని డిమాండ్ చేశాయి.

# లక్కీ జనరల్స్ ఇండియా పేరుతో 75 లక్షల మోసం : ఇద్దరు నిందితుల అరెస్ట్

**నిజామాబాద్, నవంబర్ 24(డీడీ9 వార్త) :**
మల్టీ లెవెల్ మార్కెటింగ్ పేరుతో లక్కీ జనరల్స్ఇండియా యాప్ ద్వారా సుమారు 150 మంది స్థానికులను మోసం చేసి ?75 లక్షల వరకు డబ్బు వసూలు చేసినట్లు నిజామాబాద్ పోలీసులు వెల్లడి ంచారు. ఈ మోసపూరిత కార్యక్రమంలో ప్రధాన ఏజెంట్లుగా మేకల జగదీష్ (ముబారక్ నగర్), పెద్ద బోయిన భూమయ్య అలియాస్ ప్రేమ్ (సాటాపూర్, రెంజల్) గుర్తించారు. ఫిర్యాదుదారుడు పిట్ల మధు తెలిపిన వివరాల ప్రకారం మేకల జగదీష్ మరియు ప్రేమ్ లక్కీ జనరల్స్ యాప్‌లో పెట్టుబడులు పెడితే రోజుకు 16 వీడియోలు చూడటం ద్వారా ప్రతి వీడియోకు ?55 వచ్చేలా, రోజుకు సుమారు ?880 సంపాదించవచ్చని నమ్మించి డబ్బులు సేకరించారు. అదనంగా యాప్‌లో లీడర్‌గా మారి ఇతరులను జాయిన్ చేస్తే అదనపు లాభాలు వస్తాయని చెప్పి మరిన్ని వ్యక్తులను పెట్టుబడికి ప్రేరేపించారు. ప్రారంభంలో లక్కీ జనరల్స్ వాలెట్‌లో డబ్బులు జమ అయినట్లు చూపించడంతో బాధితులు నమ్మకం కలిగారు. తరువాత, డబ్బులు బ్యాంక్ ఖాతాలకు విత్‌డ్రా చేయలేకపోయినప్పటి నుంచి మోసం బయటపడ్డది. అధికారులు తెలిపినట్టు, యాప్ ప్రస్తుతం పని చేయడం లేదు. ఈ ఘటనపై చర్యగా నిజామాబాద్ పోలీసులు మేకల జగదీష్ మరియు ప్రేమ్ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ముంబైలో ఉన్న "రాజు" అనే ప్రధాన సూత్రధారిని పట్టుకనే పనులు జరుగుతున్నాయి. నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య మాట్లాడుతూ.. తక్కువ సమయంలో ఎక్కువ లాభాలు వస్తాయని చెప్పే మల్టీ లెవెల్ మార్కెటింగ్ యాప్‌లు మోసపూరితమని హెచ్చరించారు. ప్రజలు ఇలాంటి యాప్‌లు, చైన్ సిస్టమ్‌లకు దూరంగా ఉండాలి, ఏవైనా మోసగాళ్లు చేస్తే స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలన్నారు.




# ఇద్దరు ఉపాధ్యాయులతో నెట్టు కోస్తున్న సొనాల ప్రాథమిక పాఠశాల



**బోథ్,నవంబర్ 24(%ణణ%9వార్త):-** సొనాల మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యా సంవత్సరం ప్రారంభంలో ముగ్గురు ఉపాధ్యాయులు, ఒక స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ మొత్తంగా 4 ఉపాధ్యాయులు,ప్రస్తుతం ఇద్దరే ఉపాధ్యాయులతో విద్యార్థులకు అరకొర చదువు అందుతోంది. ఆ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య 126 ఉండగా,ఇటీవల ఒకఉపాధ్యాయురాలు పదోన్నతి పైవెళ్ళింది. ప్రత్యేక విద్యా ఉపాధ్యాయున్ని ఆదిలాబాద్ జిల్లా కేంద్రానికి అధికారులు డిప్యూటేషన్ పై పంపించారు. ప్రస్తుతం ఇద్దరు ఉపాధ్యాయులతో 5 తరగతిల వారికీ పాఠాలు బోదించడం కత్తి మీద సాములాంటిది. అత్యవసరంపై ఎవరైనా ఉపాధ్యాయుడు సెలవు పెడితే ఒక టీచర్ మాత్రమే 126 మంది పిల్లలనునియంత్రణ చేయలేక విద్యార్థులకు విద్యాభ్యాసం ఎలా చేయాలో అర్థం కాక సతమతమవుతున్నారు.సంబంధం గల విద్యా శాఖ అధికారులు ప్రత్యేక బోధన ఉపాధ్యాయుని డెప్యూటేషన్ రద్దు చేసి పాఠశాలకు తిరిగి పంపాలని,పాఠశాలలో సరిపోయేంత ఉపాధ్యాయులు, నిష్పత్తి ప్రకారం ఉపాధ్యాయులను భర్తీ చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు

# సొనాల మండల కేంద్రం లో రూపాయలు 93.6లక్షల నిధులతో సీసీ రోడ్ల నిర్మాణానికి భూమిపూజ.

**బోథ్, నవంబర్, 24(%ణణ%9వార్త):-** తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రిని మర్యాద పూర్వకంగా సోమవారం రోజు కాంగ్రెస్ నాయకులు తుల అరుణ్ నివాసానికి ఆహ్వానం పలికి చాలువకప్పి సత్కరించారు. అనంతరం సొనాల మండల కేంద్రంలో సీసీ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ నిదులు రూపాయలు 93.6 ఎన్ ఆర్ ఈ జి ఎస్ ద్వారా మంజూరు అయినవి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథు లుగా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్,కాంగ్రెస్ పార్టీ బోథ్ నియోజకవర్గం ఇంచార్జ్ ఆడే గజేందర్లు హాజరవగా, ఇక్కడ ఏర్పాటు చేసిన సదస్సు కు సభాధ్యక్షులు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ వ్యవహారించారు.

# మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్‌లో బాల్యవివాహాల నివారణపై అవగాహన



**బోధన్, నిజామాబాద్ జిల్లా నవంబర్ 24(డీడీ9 వార్త) :** మహిళా, శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖకు చెందిన జిల్లా మహిళా సాధికారత కేంద్రం, పారా లీగల్ వాలంటరీ చైల్డ్ కమిటీ మరియు షీ టీమ్ ఆధ్వర్యంలో తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ బోధన్ లో బాల్యవివాహాల నివారణ, బాలికల సంరక్షణ, భద్రత అంశాలపై ప్రత్యేక అవగాహనా కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమం మిషన్ శక్తి స్కీమ్ కింద 'బేటీ బచావో బేటీ పడావో, బాల్యవివాహాల నిషేధ చట్టం%-%2006 పై విద్యార్థులకు అవగాహన కల్పించడాన్ని లక్ష్యంగా పెట్టుకుందని, కార్యక్రమంలో బాల్య వివాహ నిషేధ చట్టం%-%2006 ప్రకారం అమ్మాయిలు 18 ఏళ్లు, అబ్బాయిలు 21 ఏళ్లు పూర్తికాక ముందే వివాహం జరిపితే కలిగే శారీరక, మానసిక, సామాజిక నష్టాలను వివరించారు. బాల్యవివాహాలను నిర్వహించిన లేదా ప్రోత్సహించిన వారికి రెండు సంవత్సరాల జైలు శిక్షతో పాటు లక్ష రూపాయల జరిమానా విధించబడుతుందని శిక్షా నిబంధనలను తెలియజేశారు. విద్యార్థులకు బాలల హక్కులు, లింగ సమానత్వం, అమ్మాయి విద్య ప్రాధాన్యం, బాల, మహిళల అక్రమ రవాణా ప్రమాదాలు, సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తలు, పోక్సో చట్టం, సేఫ్ టచ్%-%అన్‌సేఫ్ టచ్ గురించి విశదీకరించారు. బాల కార్మిక నిషేధ చట్టం, అత్యవసర హెల్ప్‌లైన్ నంబర్ల వినియోగంపై అవగాహన కల్పించారు. అత్యవసర హెల్ప్‌లైన్ నంబర్లు వయోవృద్ధుల హెల్ప్‌లైన్: 14567, మహిళల హెల్ప్‌లైన్: 181, చైల్డ్ హెల్ప్‌లైన్: 1098, సైబర్ క్రైమ్: 1930, పోలీస్ ఎమర్జెన్సీ: 100 లను సంప్రదించాలని పేర్కొన్నారు. బాల్యవివాహాలకు దూరంగా ఉండాలని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఈబ్ల్యూ జిల్లా సమన్వయకర్త పి.స్వప్న, షీ టీమ్ హెడ్ కానిస్టేబుల్ పి.సునీత, పారా లీగల్ వాలంటరీ చైల్డ్ కమిటీ సభ్యురాలు టి.పద్మ సింగ్, స్కూల్ ప్రిన్సిపల్ పద్మజ, సిబ్బంది మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి మహిళకు చీర చేరాలి : జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి



**బోధన్, నిజామాబాద్ జిల్లా నవంబర్ 24(డీడీ9 వార్త) :** మహిళా ఉన్నతి %-% తెలంగాణ ప్రగతి కార్యక్రమంలో భాగంగా ఎడపల్లి మండల కేంద్రంలో జరుగుతున్న ఇందిరమ్మ మహిళా శక్తి చీరల పంపిణీ ప్రక్రియను జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఐకేపీ సిబ్బంది ఇంటింటికి వెళ్లి మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న విధానాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఇందిరమ్మ చీరల పంపిణీ పూర్తిగా పారదర్శకంగా, సక్రమంగా జరగాలని అధికారులను ఆదేశించారు. లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి, తెలంగాణ సంప్రదాయానికి అనుగుణంగా గౌరవప్రదంగా ప్రభుత్వం తరపున చీరలను అందించాలని సూచించారు. ఎలాంటి విమర్శలు లేదా వివాదాలకు తావు లేకుండా, అర్హులైన ప్రతి మహిళకు చీరలు చేరేలా కఠిన పర్యవేక్షణ అవసరమని ఆయన స్పష్టంచేశారు. పంపిణీ కార్యక్రమాన్ని వేగవంతం చేసి, నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ఆయన వెంట తహసీల్దార్ దత్తాద్రి, ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు.

DD9 వార్త
తెలుగు దినపత్రిక

మంగళవారం
నవంబర్ 25 2025



## మద్యం సేవించి వాహనం నడిపి మహిళా మరణానికి కారణమైన ఆటోడ్రైవర్ కు10 ఏండ్ల కఠిన కారాగారమ్ రూపాయలు 8500/- జరిమానా



**బోథ్, నవంబర్, 24(%ణణ%9వార్త):-** గతనాలుగుసంవత్సరాలనాడు మద్యం మత్తులోవాహనం నడిపి ఒకమహిళ మరణానికి కారకుడైనఆటో డ్రైవర్ కు 10 సంవత్సరాలు కారాగారం తో పాటు రూపాయలు 8500-00 జరిమానా ను సోమవారం రోజు అసిస్టెంట్ సెషన్స్ న్యాయమూర్తి సీఎం రాజ్యలక్ష్మి తీర్పు చెపుతూ శిక్ష విధించారు19పదిమం సాక్షులవాంగ్మూలంను విన్న పిదప ఈ శిక్ష ఖరారుచేశారు.మద్యం సేవించి వాహనాలను తోలుతూ ప్రమాదాలకు కారణమైన వ్యక్తులపై చివరికి శిక్షలు తప్పవు అని,కఠినమైన శిక్షలతో నేరాల అదుపు సాధ్యమైనదని,శిక్ష పడటంలో కృషి చేసిన పోలీసు సిబ్బందిని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఈ మేరకు అభినందించారు.కేసు వాదించిన పిపి షాహినా సుల్తానా. నిందితుని వివరాలుతెలిపారు.ఆటో డ్రైవర్ బోథ్ న్యూ కాలనీకి చెందిన షేక్ మౌలానా కుమారుడు షేక్ జావీద్పాషా(28)అను వ్యక్తి2021 వ సంవత్సరం 24 మార్చి రోజున బోథ్ గ్రామవాస్తవ్యురాలైన బాధితమహిళ పవార్ నిర్గుణ సొనాల గ్రామంలో కూరగాయలు అమ్మి తిరిగి బోథ్ కు వస్తున్న క్రమంలో, సోనాల ఆటో స్టాండ్ లో మద్యం మత్తులో ఉన్న నేరస్థుడు షేక్ జావిద్ పాషా అనే వ్యక్తి ఆటోలో బోథ్ పట్టణానికి చెందిన చంద్రమోహన్, గంగారెడ్డి, అర్చన, అఫ్రోజ్, శ్యామల మరి కొంతమందితో బోథ్ వైపు వెళ్తున్న క్రమంలో, అప్పటికే మద్యం మత్తులో అజాగ్రత్తతో నిర్లక్ష్యంగా ఆటోని నడుపుతూ టివిటి గ్రామం వద్ద ఎదురుగా వస్తున్న ఆటోని ఢీకొట్టారు. వెంటనే రెండు ఆటోలు పల్టీలు కొట్టి ఆటోలో ఉన్న ప్రయాణి కులకు గాయాలు అయినవి. అందులో ప్రయాణిస్తున్న బాధితురాలు పవార్ నిర్గుణ తీవ్ర గాయాలై, అధిక రక్తస్రావంతో ఆసుపత్రికి తరలించే క్రమంలో మృతి చెందినది. మిగిలిన వారికి గాయాలు కాగా ఆసుపత్రికి చికిత్స కోసం తరలించారు.ఈ సంఘటనపై బాధితురాలి కొడుకు పవార్ అరవింద్ ఫిర్యాదు చేయగా బోథ్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదుఅందుకున్న అప్పటి ఎస్సై రాజు, క్రైమ్ నెంబర్ 31/21, %ంవఝ 304 -×× ,338,337 ల ప్రకారం కేసు నమోదు చేశారు. అప్పటి సీఐ ఎం నైలు కేసు విచారణ పూర్తి చేసి కోర్టు లో చార్జిషీటు దాఖలు చేశారు.ఈ కేసు కోర్టు లైసెన్ అధికారి ఏఎస్ఐ ఏ వెంకటమ్మ, కోర్టు విధులు నిర్వహిస్తున్న అధికారి డి.శ్రీనివాస్ 19 మంది సాక్షులను కోర్టులో హాజరుపరచగా, పి పి షహీనా సుల్తానా బాధితుల తరపున వాదనలు వినిపించారు. నేరం రుజువుచేశారు.ఈ తాలూకు వాదనలు విన్న అసిస్టెంట్ సెషన్స్ న్యాయమూర్తి సీఎం రాజ్యలక్ష్మి ముద్దాయి కి నేరనిరూపణ చేస్తూ 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష,రూపాయలు 8500/- జరిమానా విధించారు.

## అంగట్లో బోగస్ విద్యా సర్టిఫికెట్లు

**- టెన్త్ 50 వేలు, ఇంటర్ 75 వేలు, డిగ్రీ 1.20 వేలు.. బిటెక్ ఫేక్ సర్టిఫికెట్**
**- అప్రమత్తంగా ఉండాలని సూచన!**
**- ఎస్ఆర్ఎం యూనివర్సిటీ, బెంగళూరు సిటీ యూనివర్సిటీ పేర్లతో...**



**(డిడి9 వార్త):** నకిలీ సర్టిఫికెట్లు తయారు చేసి అవసరం ఉన్నవారికి విక్రయిస్తున్న ఐదుగురు సభ్యుల ముఠాను నార్సింగి పోలీసులు అరెస్టు చేసి కటకటాల వెనక్కి పంపించారు.కేసు వివరాలను ఇన్స్పెక్టర్ హరికృష్ణ రెడ్డి మీడియాకు వెల్లడించారు. నార్సింగి పోలీస్ స్టేషన్ పరిమితిలో నకిలీ విద్యా సర్టిఫికెట్లు తయారు చేసి విక్రయిస్తున్న గ్యాంగ్ అటకట్టించేందుకు శనివారం విశ్వసనీయ సమాచారంతో నార్సింగి పోలీసులు స్థానిక నార్సింగి చింత చెట్టు ప్రాంతంలో పహారా ఏర్పాటు చేశారు.నకిలీ సర్టిఫికెట్లను కస్టమర్లకు ఇవ్వడానికి వచ్చిన ఐదుగురు వ్యక్తుల ముఠా ను అరెస్టు చేశారు. పట్టుకున్నారు. ఆ సమయంలో వారి వద్ద నుంచి ఎస్ ఆర్ ఎం యూనివర్సిటీ, బెంగళూరు సిటీ యూనివర్సిటీ పేర్లతో ఉన్న నకిలీ డిగ్రీ సర్టిఫికెట్లు, మెమోలు, ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్లు, బోనాఫైడ్ సర్టిఫికెట్లు, ఇతర నకిలీ రికార్డులు స్వాధీనం చేసుకున్నారు. నకిలీ సర్టిఫికెట్ల తయారీ, ముద్రణ, విక్రయం తదితర కార్యక్రమాల్లో పాల్గొన్నట్లు నిందితుల విచారణలో అంగీకరించారు.అరెస్టైన నింది తులు.ప్రధాన తయారీదారుడు మీర్జా అక్తర్ అలీ బైగ్ అలియాస్ అస్లాం, సర్టిఫికెట్ల కు మధ్యవర్తిగా వ్యవహరిస్తున్న మహ్మద్ అజాజ్ అహ్మద్తో పాటు మూడో నిందితుడు వడ్డేపల్లి వెంకట్ సాయిని పట్టుకున్నారు. అతడు నకిలీ డిగ్రీ పట్టా కొనుగోలుదారుడు. నకిలీ సర్టిఫికెట్ల కొనుగోలుదారుడైన విస్టాలా రోహిత్ కుమార్, నకిలీ సర్టిఫికెట్ల కొనుగోలుదారు బీటెక్ సర్టిఫికెట్ కొనుగోలుదారుడైన సత్తూరి ప్రవీణ్ ను అరెస్ట్ చేశారు.వారి వద్ద నుండి నకిలీ సర్టిఫికెట్లతో పాటు మొబైల్ ఫోన్లు కూడా స్వాధీనం చేసుకున్నారు. ఈ గ్యాంగ్ డబ్బు కోసం నకిలీ, మోసపూరిత విద్యా సర్టిఫికెట్లు తయారు చేసి ప్రజలను మోసం చేస్తున్నట్లు స్పష్టమైంది. అరెస్ట్ చేసిన ఐదుగురు నిందితులను న్యాయస్థానంలో హాజరుపరచగా, కోర్టు వారిని రిమాండ్ విధించింది. నకిలీ సర్టిఫికెట్లు తయారు చేసిన, తయారు చేయడంలో ప్రోత్సహించిన, వాటిని కొనుగోలు చేసిన, విక్రయించిన వారిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలిస్తామని ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ హరికృష్ణ రెడ్డి హెచ్చరించారు.

## మత్స్యకారుల ఆర్థికాభివృద్ధికి సాలూర చెరువులో చేప పిల్లలు విడుదల



**బోధన్, నిజమాబాద్ జిల్లా నవంబర్ 24(డీడీ9 వార్త) :** మత్స్యకారుల ఆర్థికాభివృద్ధి, స్థానిక జలవనరుల సుస్థిర నిర్వహణకు ప్రభుత్వం చేపట్టిన పథకంలో భాగంగా సాలూర కామక్క చెరువులో సోమవారం చేప పిల్లలను విడుదల చేశారు. ఈ కార్యక్రమాన్ని తహశీల్దార్ శశి భూషణ్ చేతుల మీదుగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ శశి భూషణ్ మాట్లాడుతూ.. మత్స్యకారుల సంక్షేమం, ఆర్థిక స్థిరత్వం కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని, ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. చేపల విడుదల ద్వారా స్థానిక చెరువులలో జలసంపదను పెంచి, మత్స్యకారులకు ఉపాధి అవకాశాలు సృష్టించడమే ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు. సాలూర మండలానికి 4.60 లక్షల చేప పిల్లలు రాగ అందులో సాలూరులో 9 చెరువులకు 2.82లక్షల చేప పిల్లలు నీటిలో వదలడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ అల్లే జనార్దన్, స్థానిక నాయకులు ఈ.శంకర్, నాగరాజు, సురేష్, భూమయ్య, వెంకట్ పటేల్, సురేష్ పటేల్, మత్స్యకార సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి సారథ్యంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి లో ముందుకు దూసుకు పోతుంది





**బోథ్,నవంబర్24(%ణణ%9వార్త):-** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రజా పాలనలో అభివృద్ధి లో ప్రభుత్వం ముందుకు దూసుకు పోతుందని, అభివృద్ధి కార్యక్రమాలనుచేపడుతున్నదని,బోథ్ నియోజక వర్గంలోని ప్రజల జీవితాలను మెరుగుపరచడానికి పలునిర్మాణ, సంక్షేమకార్యక్రమాలను చేస్తుందని ఆదిలాబాద్ ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణరావ్ అన్నారు. సోమవారం రోజుబోథ్ మండల కేంద్రంలోని పరిచయ గార్డెన్ లో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మీ చెక్కులను, ఇందిరా మహిళ శక్తి చీరల పంపిణీకి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.


ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్,బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ లు ఈ కార్యక్రమం కు హాజరయ్యారు. ఈసందర్భంగా నియోజకవర్గం లోని ఆయా మండలాలకు చెందిన 221 మందికి కళ్యాణలక్ష్మీ,షాదిముబారక్ చెక్కులను,మహిళలకు ఇందిరా మహిళ శక్తి చీరలను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ నియోజకవర్గ ఎమ్మెల్యేగా జిల్లా ఇంచార్జి మంత్రి ఐన జూపల్లి కృష్ణారావు ముందర బోథ్ నియోజకవర్గం లోని పలు సమస్యలను ఉంచారు. అందులో ప్రధాన సమస్య బోథ్ రెవెన్యూ డివి జన్,ఫైర్ స్టేషన్, డిఎస్పీ కార్యాలయం,రోడ్లు మంజూరు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


# యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవన నిర్మాణానికి భూమి పూజ











**బాన్సువాడ,నవంబర్ 24(డిడి9 వార్త):** బాన్సువాడ నియోజకవర్గంలోని పోతంగల్ మండలం పిఎస్ఆర్ నగర్ గ్రామంలో సుమారు రూ. 200 కోట్ల వ్యయం తో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవన నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో బాన్సువాడ నియోజకవర్గ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్, రాష్ట్ర ఆగ్రోస్ చైర్మెన్ కాసుల బాలరాజు, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో పాల్గొన్నారు. భూమి పూజ అనంతరం ఏర్పాటు చేసిన సభలో పోతంగల్ మండల మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయబడ్డాయి. ఈ కార్యక్రమంలో కోటగిరి, పోతంగల్, రుద్రూర్, వర్ని, చందూర్, మోస్రా మండలాల ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, మరియు మహిళలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడిన బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో అంతర్జాతీయ విద్య ప్రమాణాలతో నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో ఈ పాఠశాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.పాఠశాలలో సుమారు 2,500 మంది విద్యార్థులు కులమతానికి అతీతంగా చదువుకుంటారు. సుమారు 25 ఎకరాల్లో ఆధునిక సౌకర్యాలతో అడ్మినిస్ట్రేషన్ భవనాలు, తరగతి గదులు, ప్రయోగశాలలు, ఆటస్థలాలు, హాస్టల్ భవనాలు, సిబ్బంది నివాస సముదాయాలు, డిజిటల్ తరగతులు, కంప్యూటర్ ల్యాబ్‌లు, వివిధ క్రీడా మైదానాలు, వ్యాయామ శాలలు, గ్రంథాలయం, డైనింగ్ హాల్ లు నిర్మించబడతాయి. విద్యార్థులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా, అంతర్జాతీయ ప్రమాణాల విద్యను పొందేలా పాఠశాలను పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయబడుతుందన్నారు

## విద్యార్థులు శాస్త్రీయ దృక్పతాన్ని అలవర్చుకోవాలి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్









**కామారెడ్డి,నవంబర్ 24(డిడి9 వార్త):** సోమవారం స్ప్రింగ్ ఫీల్డ్ హై స్కూల్ లో జరుగుతున్న జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన లో కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సందర్శించి విద్యార్థులు ప్రదర్శించిన ప్రయోగ ఎగ్జిబిట్లను అభినందిస్తూ కామారెడ్డి జిల్లాలలో అట్టహాసంగా 550 ప్రాజెక్టులు, ఇన్స్పైర్లో 91 ప్రాజెక్టులు పాల్గొనడం పిల్లల్లో ఉన్న శాస్త్రీయ దృక్పథానికి నిదర్శనమని తెలుపుతూ, ప్రతి విద్యార్థి వారిలో ఉన్న సృజనాత్మకతను వెలికి తీసే ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని శాస్త్రీయ దృక్పథాన్ని శాస్త్రీయ ఆలోచనను పెంపొందించుకునే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజు జిల్లా సైన్స్ అధికారి సిద్ధిరామిరెడ్డి వివిధ ఉపాధ్యాయ సంఘాల నేతలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్, బీఆర్ఎస్ తెలంగాణకు ద్రోహం చేశాయి: ఆర్ఎల్డీ రాష్ట్ర అధ్యక్షుడు



**నిజామాబాద్, నవంబర్ 24(డీడీ9 వార్త) :** కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాలు తెలంగాణ ప్రజలకు తీవ్రమైన ద్రోహం చేశాయని రాష్ట్రీయ లోక్‌దళ్ (ఆర్ఎల్డీ) రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్ కుమార్ తీవ్రస్థాయిలో విమర్శించారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో సోమవారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దిలీప్ కుమార్ మాట్లాడుతూ... విద్య, వైద్యం, ఉపాధి వంటి కీలక రంగాలు ఈ రెండు పార్టీల పాలనలో పూర్తిగా దెబ్బతిన్నాయని తెలిపారు. రాష్ట్రంలో కనీసం రెండు లక్షల ఖాళీ ఉద్యోగాల భర్తీ ఇంకా పెండింగ్‌లో ఉండడమే కాకుండా యువతకు వృత్తి పరంగా అందించాల్సిన 28 లక్షల నైపుణ్య శిక్షణలను కూడా ప్రభుత్వం పూర్తిచేయలేకపోయిందని మండిపడ్డారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల ఐక్యత ద్వారానే బహుజన వర్గాలకు రాజకీయాధికారాన్ని సాధించవచ్చని పేర్కొన్నారు. యువతను రాజకీయాల్లోకి తీసుకురావడానికి ఆర్ఎల్డీ కట్టుబడి ఉందని, రాబోయే ఎన్నికల్లో ఈ వర్గాలకు అధిక శాతం సీట్లు కేటాయించి అవినీతి రహిత సమాజ నిర్మాణానికి తమ పార్టీ కృషి చేస్తుందని స్పష్టం చేశారు. రిటైర్డ్ ఉద్యోగులకు చెందవలసిన లాభాలను ప్రభుత్వం దారి మళ్లించడం తీవ్రమైన అన్యాయం అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అప్పు కూడా పొందలేని స్థితికి చేరడం రేవంత్ రెడ్డి అసమర్థ పరిపాలన ఫలితమేనని విమర్శించారు. బీసీలకు 42 శాతం చట్టబద్ధ రిజర్వేషన్ అమలు చేసిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఆర్ఎల్డీ డిమాండ్ చేస్తున్నదని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో రైతులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను విస్మరించడం వల్ల ప్రస్తుతం రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బుస్సాపూర్ శంకర్, బీజేపీ నాయకులు గౌరప్ప, యాదాద్రి%-%భువనగిరి జిల్లా అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి మడకం ప్రసాద్ దొర, రిషబ్ నరసింహారావు, బుల్లెట్ వెంకన్న, కళాబృందం సభ్యులు, రాష్ట్ర మరియు జిల్లా టీఆర్ఎల్డీ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# బీర్కూరు పోచారం కాలనీలో ప్రభుత్వ భూములపై కబ్జాలు

- అధికారుల నిర్లక్ష్యంపై స్థానికుల ఆగ్రహం



**బాన్సువాడ, నవంబర్ 24(డిడి9 వార్త):** బీర్కూర్ మండల కేంద్రంలోని పోచారం కాలనీతో పాటు పరిసర ప్రాంతాల్లో ప్రభుత్వ భూములపై కబ్జాలు విస్తరించినప్పటికీ సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. పంటకాలువ వద్ద ఉన్న భూములతో పాటు కాలనీలోని రహదారులనే కొంతమంది వ్యక్తులు ఆక్రమించి అనధికార నిర్మాణాలు చేపట్టారని వారు తెలిపారు. బాధితుల ప్రకారం, పలుమార్లు అధికారులకు ఫిర్యాదులు చేసినా స్పందన రాలేదని, కబ్జాల వల్ల కాలనీవాసులు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ భూములను మాత్రమే కాకుండా కాలనీ రహదారులపైనా కబ్జాలు కొనసాగుతుండటం తీవ్ర ఆందోళన కలిగిస్తున్నదని పేర్కొన్నారు. స్థానికులు మాట్లాడుతూ, వెంటనే పూర్తి స్థాయి విచారణ చేపట్టి, అక్రమ కబ్జాలను తొలగించి, అనుమతులు లేకుండా జరుగుతున్న నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. కార్యదర్శి వివరణ. ఈ అంశంపై వివరణ కోరగా సంబంధిత కార్యదర్శి మాట్లాడుతూ ప్రభుత్వ భూములపై కబ్జాలు జరగకుండా తగిన చర్యలు చేపడతామని తెలిపారు. అదేవిధంగా, అనుమతులు లేకుండా నిర్మించిన భవనాలకు త్వరలోనే నోటీసులు జారీ చేస్తామని కూడా స్పష్టం చేశారు.

# సదాశివనగర్‌లో చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మదన్ మోహన్







**కామారెడ్డి,నవంబర్ 24(డిడి9 వార్త):** సదాశివనగర్ మండల కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మక ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మదన్ మోహన్ పాల్గొని పెద్ద సంఖ్యలో మహిళలకు చీరలను అందజేశారు. సభలో మాట్లాడిన ఆయన, తెలంగాణ ప్రభుత్వం మహిళల సంక్షేమానికి అనేక పథకాలను అమలు చేస్తోందన్నారు. ముఖ్యంగా ఇందిరమ్మ క్యాంటీన్, ఇందిరమ్మ హౌసింగ్, మహిళా శక్తి బృందాల అభివృద్ధి పథకాలపై ఎమ్మెల్యే మదన్ మోహన్ వివరించారు. ఇందిరా మహిళా శక్తి స్వయం సహాయ సంఘాల కోసం పెట్రోల్ బంక్ స్థాపనకు అవసరమైన భూమిని ప్రభుత్వ అధికారులు గుర్తించారని, దీని ద్వారా గ్రామ మహిళలకు స్థిరమైన ఉపాధి అవకాశాలు కల్పించబడతాయని తెలిపారు. అదేవిధంగా, సదాశివనగర్ గ్రామంలో ఇందిరా క్రాంతి మహిళా సంఘాల కార్యకలాపాల కోసం ప్రత్యేక భవన నిర్మాణం త్వరలో ప్రారంభించనున్నారు అని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఇందిరమ్మ మోడల్ హౌస్ ను ప్రారంభించి, స్థానిక ప్రజలకు శాశ్వత గృహ సదుపాయాలను అందించడంలో ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు

# విద్యార్థుల్లో సృజనాత్మకత పెంపొందించేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు కీలకం

- ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి












**బోధన్, నిజామాబాద్ జిల్లా నవంబర్ 24(డీడీ9 వార్త) :** విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి వారిలో సృజనాత్మకతను పెంపొందించేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతో దోహదం చేస్తాయని రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ%-%అభివృద్ధి పథకాల సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి అన్నారు. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో బోధన్‌లోని విజయ మేరీ హైస్కూల్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి సైన్స్ ఫేర్, 'ఇన్‌స్పైర్' ప్రదర్శనలను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డితో కలిసి వివిధ విద్యార్థి ప్రాజెక్టులను పరిశీలించారు. సుస్థిర అభివృద్ధి, పౌష్టికాహార ప్రాధాన్యం, కూరగాయల లాభదాయక సాగు, పర్యావరణ పరిరక్షణ, సోలార్ వినియోగం, కాలుష్య నియంత్రణ వంటి అంశాలపై విద్యార్థులు రూపొందించిన ప్రదర్శనలను ఆయన తిలకించారు. జాతీయ స్థాయి ప్రదర్శనల్లోనూ ప్రతిభ నిరూపించి జిల్లా పేరు నిలబెట్టాలని విద్యార్థులకు సూచించారు. ఉపాధ్యాయులు శాస్త్ర%-%సాంకేతిక రంగాల్లో ఆసక్తి పెంచే విధంగా సైన్స్ ఫేర్‌లను తరచుగా నిర్వహించాలని సూచిస్తూ నేటి పోటీ ప్రపంచంలో పాఠ్యాంశాలు మాత్రమే కాకుండా సామాజిక అవగాహన, సమస్యలను ఎదుర్కొనే నైపుణ్యాలు కూడా అవసరమని అన్నారు. భావి శాస్త్రవేత్తలను తీర్చిదిద్దడం సమాజానికి, దేశానికి ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం సాంకేతిక విద్యను విస్తృతం చేస్తూ ప్రతి మండలంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను స్థాపిస్తున్నట్లు సుదర్శన్ రెడ్డి తెలిపారు. గతంలో పదో తరగతిలో మంచి ఫలితాలు నమోదు చేసిన నేపథ్యంలో ఈసారి మరింత మెరుగైన ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. సబ్జెక్టులలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ప్రదర్శనలకు సంపూర్ణ సహకారం: కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డిజిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థుల్లో పరిశోధనా దృక్పథం పెంపొందించేందుకు సైన్స్ ఫేర్‌లు కీలకమని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలల నుంచి కూడా ఈ కార్యక్రమాల్లో పాల్గొనేవారి సంఖ్య పెరగాల్సిన అవసరం ఉందని అన్నారు. జిల్లా స్థాయి ఇన్‌స్పైర్‌కు ఎంపికైన 119 మంది విద్యార్థులకు ప్రభుత్వ తరపున ఒక్కొక్కరికి రూ. 10 వేల చొప్పున నిధులు వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేసినట్లు వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపరిచినట్లు, ఇంటర్నెట్ వంటి సదుపాయాలను కూడా అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందించారు. భగవద్గీత గ్రంథాన్ని మూడు నెలల్లో ఉర్దూలోకి అనువదించిన బోధన్‌కు చెందిన ముస్లిం యువతి 'ఫాతిమా'ను ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి ప్రత్యేకంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, డీసీసీబీ చైర్మన్ రమేష్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, డీఈఓ అశోక్, సైన్స్ ఫేర్ అధికారి గంగా కిషన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు..

# ఉచిత చేప పిల్లల పంపిణీ పథకంలో కోతలు : ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి ఫైర్



**నిజామాబాద్, నవంబర్ 24 (డీడీ9 వార్త) :** రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉచిత చేప పిల్లల పంపిణీ పథకంలో కోతలు పెడుతోందని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు ఎస్సారెస్పీ ప్రాజెక్టో ఉచిత చేప పిల్లలను వదిలే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. కేసీఆర్ హయాంలో గంగ పుత్రులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ఈ పథకం ద్వారా బాల్కొండ నియోజకవర్గంలో 10 ఏళ్లలో కోటి 74 లక్షల చేప పిల్లలు, 68 లక్షల రొయ్య పిల్లలతో సహా సుమారు ? 35 కోట్లు విలువైన పంపిణీ జరిగిందని, అదనంగా టీవీఎస్ స్కూటీలు, వలలు, ఫిష్ మార్కెట్లు వంటి అనేక సౌకర్యాలు కల్పించారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక, గత సంవత్సరం కేటాయించిన కోటి 74 లక్షల చేప పిల్లలకు గాను కేవలం 83 లక్షలు మాత్రమే సరఫరా చేసిందని, రొయ్య పిల్లలను అసలే పంపిణీ చేయలేదని ఆరోపించారు. ఈ నేపథ్యంలో, ఈ సంవత్సరం పంపిణీ చేసే కోటి 74 లక్షల చేప పిల్లలకు అదనంగా, గత సంవత్సరం కోత పెట్టిన 89 లక్షల చేప పిల్లలను కలిపి సరఫరా చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# మాచారం వద్ద కేజీ 400 గ్రాముల గంజాయి పట్టివేత




**పెన్‌పహాడ్, నవంబర్ 24 :** పెన్‌పహాడ్ మండల పరిధిలోని మాచారం వద్ద 1 కేజీ 400 గ్రాముల గంజాయిని పోలీసులు సోమవారం పట్టుకున్నారు. ఎస్ఐ కాస్తల గోపీకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని చిన్న గారకుంట తండాకు చెందిన దారవత్ నాగరాజు తన సంచిలో గంజాయిని గత వారం రోజుల క్రితం విశాఖపట్టణం దగ్గర సీలేరులో కొనుగోలు చేసి తన ఇంట్లో దాచాడు. సోమవారం తన చదువు కోసం కోదాడకు వెళ్తుండగా మాచారం గ్రామం వద్ద పోలీస్ పెట్రోలింగ్ చేస్తుండగా అనుమానాస్పదంగా ఉండగా అతడిని చెక్ చేయగా 1 కేజీ 400 గ్రాముల గంజాయిని గుర్తించి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితుడిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు వెల్లడించారు

# వడ్డీ లేని రుణాల పంపిణీపై భారీ ఏర్పాట్లు ౹ ఉప ముఖ్యమంత్రి మల్లుభట్టి వీడియో కాన్ఫరెన్స్‌లో సూచనలు



**కామారెడ్డి, నవంబర్ 24(డిడి9 వార్త):**
రాష్ట్రంలోని స్వయం సహాయక మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రతి నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించాలని ఉప ముఖ్యమంత్రి మల్లుభట్టి విక్రమార్క ఆదేశించారు. సోమవారం సాయంత్రం అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. సమావేశంలో మంత్రి సీతక్క, ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్ తదితరులు పాల్గొన్నారు. ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ రేపు నవంబర్ 25, మంగళవారం నియోజకవర్గాల వారీగా రుణాల పంపిణీ జరిగేలా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులకు ముందుగానే సమాచారం అందించి, వారితో సమన్వయం కల్పించాలని ఆదేశించారు. జిల్లా స్థాయి ఏర్పాట్లు పూర్తయ్యాయిజిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో రేపు వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమం జరగనుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. సంబంధిత అధికారులతో సమావేశాలు నిర్వహించి సమగ్ర ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు విక్టర్, మదన్ మోహన్, డీఆర్‌డీవో సురేందర్, డీపీయో తదితరులు పాల్గొన్నారు.



# రౌడీషీటర్లు అలా చేస్తే కఠిన చర్యలు



**హైదరాబాద్, నవంబరు 24 :** నగరంలో రాత్రివేళల్లో పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేస్తున్నామని హైదరాబాద్ సీపీ సజ్జనార్ వ్యాఖ్యానించారు. క్షేత్రస్థాయిలో పోలీసు సిబ్బంది ఎలా స్పందిస్తున్నారనే విషయాన్ని తాను ప్రత్యక్షంగా పరిశీలించేందుకు ఆకస్మిక పర్యటనలు చేస్తున్నానని పేర్కొన్నారు. పీపుల్ వెల్ఫేర్ పోలీసింగ్‌లో భాగంగా చేపడుతున్న ఈ పర్యటనలు పోలీసు సిబ్బంది బాధ్యతా భావాన్ని పెంపొందించడమే కాకుండా, మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తాయని చెప్పుకొచ్చారు సీపీ సజ్జనార్.ఆదివారం) అర్ధరాత్రి సౌత్ వెస్ట్ జోన్‌లో సీపీ సజ్జనార్ ఆకస్మిక పర్యటన చేశారు. రాత్రి 12:00 గంటల నుంచి 3:00 గంటల వరకు లంగర్‌హౌస్, టోలిచౌకి పోలీస్ స్టేషన్ల పరిధిలోని రహదారులు, కీలక ప్రాంతాలు, సున్నితమైన పాయింట్లను ప్రత్యక్షంగా పరిశీలించారు. సైరన్, ఎలాంటి ఆర్భాటం లేకుండా ఆ వాహనంలోనే లంగర్ హౌజ్ పీఎస్ పరిధిలోని ఎండీ లైన్స్, ఆశాంనగర్, డిఫెన్స్ కాలనీల్లోని రౌడీ షీటర్ల ఇళ్లకు నేరుగా వెళ్లారు. ఇంట్లోనే ఉన్న రౌడీ షీటర్లను నిద్రలేపి వారి నేర చరిత్ర, ప్రస్తుత జీవనశైలి, ఉపాధి పరిస్థితులు, సామాజిక వ్యవహార ధోరణులపై ఆరా తీశారు. మళ్లీ నేరాల వైపు అడుగులు వేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నేర ప్రవృత్తి వీడి సన్మార్గంలోకి రావాలని హితవు పలికారు సీపీ సజ్జనార్.అలాగే, టోలిచౌకి పరిధిలో రాత్రిపూట తెరిచి ఉన్న హోటళ్లు, దుకాణాలు, ఇతర వ్యాపార సంస్థల్లోకి వెళ్లారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా రాత్రివేళల్లో షాపులు తెరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వ్యాపారులకు హెచ్చరికలు జారీ చేశారు.పెట్రోలింగ్ సిబ్బంది ఎంతమేర అప్రమత్తంగా ఉన్నారు, రాత్రి వేళల్లో ప్రజల భద్రత కోసం ఎలాంటి చర్యలు చేపడుతున్నారనే అంశాలపై క్షేత్రస్థాయిలో నేరుగా ఆరా తీశారు. విధుల్లో ఉన్న కానిస్టేబుళ్ళ, అధికారులను స్వయంగా కలుసుకుని, గస్తీ పాయింట్లు, తదితర సమస్యల పరిష్కారంపై వివరాలు తెలుసుకున్నారు సీపీ సజ్జనార్. అనంతరం. టోలిచౌకి పోలీస్ స్టేషన్‌ను సందర్శించి. స్టేషన్ జనరల్ డైరీ, నిన్న రాత్రి చేసిన ఎంట్రీలు, డ్యూటీలోని సిబ్బంది హాజరు వివరాలు, వారికి అప్పగించిన బాధ్యతలను సమగ్రంగా పరిశీలించారు.ఈ సందర్భంగా సీపీ సజ్జనార్ మాట్లాడారు. విజిబుల్ పోలీసింగ్‌కు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని సిబ్బందికి సూచించారు. నగరంలో నేరాలపై కఠిన మైన పర్యవేక్షణ కొనసాగుతోందని స్పష్టం చేశారు. హైదరాబాద్ నగర భద్రత కోసం పోలీసులు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని దిశానిర్దేశం చేశారు. ప్రజా సమస్యలను పరిష్కరించడానికి త్వరితగతిన స్పందించే విధంగా పోలీసు బృందాలు సిద్ధంగా ఉండాలని సీపీ సజ్జనార్ ఆదేశాలు జారీ చేశారు.

# ఆయుధ విరమణపై మావోయిస్టు పార్టీ కీలక ప్రకటన




**హైదరాబాద్, నవంబర్ 24:** ఆయుధ విరమణపై మావోయిస్టు పార్టీ కీలక ప్రకటన చేసింది. మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్రాల ముఖ్యమంత్రులకు బహిరంగ లేఖ రాసింది. మూడు రాష్ట్రాల్లో కూంబింగ్ ఆపరేషన్ నిలిపివేస్తే ఆయుధ విరమణపై తేదీని ప్రకటిస్తామని లేఖలో పేర్కొంది. ఆయుధాలు వీడేందుకు సిద్ధంగా ఉన్నట్లు స్పష్టం చేసింది. కూంబింగ్ ఆపరేషన్ నిలిపివేస్తే అప్పటి నుంచి ఆయుధాలను వదిలేస్తామని ప్రకటించింది. ఇప్పటికే బస్వరాజు ఎన్‌కౌంటర్ తర్వాత పార్టీ పునర్‌నిర్మాణం, వ్యూహాత్మక మార్పులు అవసరమని గుర్తించి ఆయుధ విరమణపై ప్రకటన చేస్తామని లేఖలో పేర్కొంది. సీసీఎంలో తీసుకున్న నిర్ణయం మేరకు జోనల్ కమిటీలకు సమాచారం ఇచ్చినట్టు మావోయిస్టు పార్టీ లేఖలో వెల్లడించింది.మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్రాల్లో ఇంకా కూంబింగ్ ఆపరేషన్ కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఆపరేషన్ కగార్‌లో భాగంగా భద్రతాదళాలు అడవుల్లో కూంబింగ్ ఆపరేషన్‌ను నిర్వహిస్తున్నాయి. ఈ క్రమంలోనే మావోయిస్టు పార్టీ ఈ మేరకు లేఖను విడుదల చేసింది. మూడు రాష్ట్రాల ప్రభుత్వాలు, డీజీపీలు దీనిపై కీలక నిర్ణయం తీసుకుంటే కచ్చితంగా ఆయుధాలు వదిలేస్తామని మావోయిస్టు పార్టీ చెప్పింది. ఈ లేఖపై మూడు రాష్ట్రాల ప్రభుత్వాలు ఎలాంటి నిర్ణయం తీసుకోబోతున్నాయో చూడాల్సి ఉంది.

# అభివృద్ధికి కేరాఫ్‌గా సనత్‌నగర్: తలసాని



**హైదరాబాద్, నవంబరు 24:** అభివృద్ధికి కేరాఫ్‌గా సనత్‌నగర్ నియోజకవర్గాన్ని తీర్చిదిద్దామని మాజీమంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ వ్యాఖ్యానించారు.(సోమవారం) సనత్‌నగర్‌లోని బీకే గూడలో గల సీనియర్ సిటీజన్స్ సన్మాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తలసాని పాల్గొన్నారు. ఈ సందర్భంగా 80 సంవత్సరాలు పైబడిన 34 మంది, 70 సంవత్సరాలు పైబడిన 32 మంది సీనియర్ సిటీజన్స్‌ను శాలువాలతో సన్మానించి మెమెం టోలను అందజేశారు. ఈ సందర్భంగా తలసాని మాట్లాడుతూ.. తమ వయసు సైతం లెక్క పెట్టకుండా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆదర్శంగా సీనియర్ సిటీజన్స్ నిలుస్తున్నారని ప్రశంసించారు. 2014లో తాను సనత్‌నగర్ ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత సీనియర్ సిటిజన్ కౌన్సిల్ సౌకర్యార్థం ఓ కార్యాలయం నిర్మించి ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ఉద్యోగ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఉండాల్సిన సమయంలో సమాజానికి సేవ చేయాలనే గొప్ప సంకల్పంతో ఒక కమిటీగా ఏర్పడి సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో సంతోషించదగ్గ విషయమని పేర్కొన్నారు. సీనియర్ సిటిజన్స్ చేపట్టే కార్యక్రమా లకు తనవంతుగా సహాయ సహకారాలు అందిస్తూ వస్తున్నానని, ఇక ముందు కూడా కొనసాగిస్తానని స్పష్టం చేశారు తలసాని శ్రీనివాస్ యాదవ్. సనత్‌నగర్ నియోజకవర్గంలో 2014 తర్వాతనే పెద్ద ఎత్తున అభి వృద్ధి పనులు జరిగాయని, అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపెట్టామని చెప్పుకొచ్చారు. ఇక్కడ నుంచి ఎమ్మెల్యేగా గెలిచి ముఖ్య మంత్రిగా పనిచేసిన మర్రి చెన్నారెడ్డి హయాంలో కూడా సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలో ఎక్కువగా అభివృద్ధి పనులు జరగ లేదని తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలి పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జాజుల సురేందర్, మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, సనత్‌నగర్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు కొలన్ బాల్ రెడ్డి, సీనియర్ సిటిజన్ కౌన్సిల్ అధ్యక్షుడు దూబే, మాజీ అధ్యక్షులు పార్థసారధి, మానిక్ రావ్ పాటిల్, సభ్యులు అనంతరెడ్డి, కృష్ణ దేవ్‌గౌడ్, సాయి, నాయకులు కరుణాకర్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, కూతురు నర్సింహ పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలపై హైకోర్టులో విచారణ వాయిదా




**హైదరాబాద్, నవంబర్ 24:** స్థానిక సంస్థల ఎన్నికలపై తెలంగాణ హైకోర్టులో విచారణ వాయిదా పడింది. చీఫ్ జస్టిస్ సెలవులో ఉండటంతో (సోమవారం) జరగాల్సిన విచారణ వాయిదా పడింది. దీనిపై మంగళవారం నాడు విచారణకు వచ్చే అవకాశం ఉంది.రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల నగారా మోగించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం సిద్ధమవుతున్నది. ఈ నెల 25 లేదా 26వ తేదీన ఎన్నికల షెడ్యూల్ విడుదలకు కసరత్తు చేస్తున్నట్టు తెలుస్తున్నది. పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి ముందస్తుగా చేపట్టాల్సిన చర్యలపై రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుముదిని గురువారం తన కార్యాలయం నుంచి ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. గత షెడ్యూల్‌లో ప్రకటించినట్టుగా మూడు దఫాల్లో ఎన్నికలను నిర్వహిస్తారని తెలిసింది. ఎట్టి పరిస్థితుల్లోనూ డిసెంబర్ 20–25 తేదీల్లో ఎన్నికల ప్రక్రియను ముగించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నట్టు తెలుస్తున్నది.

# సర్పంచ్ ఎన్నికల కోసమే మహిళలకు ముతక చీరలు




**మహబూబ్‌నగర్ :** కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై ఎంపీ డీకే అరుణ మండిపడ్డారు. దమ్ముంటే పాలమూరు జిల్లాలో రోడ్లు బాగు చేయాలని సవాల్ విసిరారు. నారాయణపేటలో సోమవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన హామీలకుదిక్కులేక కేంద్రం నిధుల కోసం కక్కుర్తి పడుతున్నారని విమర్శించారు.కేంద్ర ప్రభుత్వ నిధుల కోసమే రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ ఎన్నికలునిర్వహి స్తోందని ఆరోపించారు. చిత్తశుద్ధి ఉంటే సర్పంచుల పదవీకాలం పూర్తికాగానే ఎన్నికలు ఎందుకు నిర్వహించలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం దివాలా తీసిందని పేర్కొన్నారు. ప్రభుత్వం చేతకానితనం వల్ల కేంద్రం నుంచి రావాల్సిన రూ. 3 వేల కోట్లు పంచాయతీల నిధులు ఆగిపోయాయని వెల్లడించారు. ఆ నిధుల కోసమే కాంగ్రెస్ సర్పంచ్ ఎన్నికలు నిర్వహించే ఆలోచన చేస్తోందిని అన్నారు.గందరగోళంగా.. రిజర్వేషన్లు ఎన్నికల కోసం కాంగ్రెస్ తీరు చూస్తే నవ్వొస్తుంది. 2011 జనాభా లెక్కల ప్రకారం ఎస్సీ, ఎస్టీ సర్పంచ్ ఎన్నికల రిజర్వేషన్లు, 2024 సర్వే ప్రకారం వార్డ్ మెంబెర్స్ రిజర్వేషన్లు నిర్వహించడం విచారకరమని పేర్కొన్నారు. పార్టీ పరంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఎలా ఇస్తారని అన్నారు . పార్టీ గుర్తులపై సర్పంచులు గెలవరు. అలాంటప్పుడు పార్టీ పరంగా రిజర్వేషన్స్ ఎలా ఇస్తారని ప్రశ్నించారు.ఏ రకంగానైనా సర్పంచ్ ఎన్నికల్లో లబ్ధి పొందాలని ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ చీరలంటూ తాయి లాలు ప్రకటిస్తుందని విరుచుకు పడ్డారు. దసరాకు ఇవ్వాల్సిన చీరలు ఇప్పుడెందుకు ఇస్తున్నన్నారని ప్రశ్నిం చారు. పిల్లలకు ఫీజు రియింబర్స్‌మెంట్ కావాలా. కాంగ్రెసోళ్ళు ఇచ్చే ముతక చీరలు కావాలో ఆలోచించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కొడంగల్‌కు రోడ్లు వేసుకుంటే హైదరా బాద్ , సికింద్రాబాద్‌లా మారిపోయినట్లేనా నని నిలదీశారు. జిల్లా వాసికి ముఖ్యమంత్రి అవకాశం వచ్చినా ఇక్కడి ప్రజలకు ఒరిగింది ఏమిలేదని ఆరోపించారు. కేంద్రం ఇచ్చే నిధులతోనే రాష్ట్ర ంలో అభివృద్ధి కార్యక్రమాలు జరుగు తున్నాయని పేర్కొన్నారు.

# ఈఎస్ఐ ఆసుపత్రిలో ప్రమాదం ముగ్గురు మృతి




**హైదరాబాద్, నవంబర్ 24:** సనత్‌నగర్ ఈఎస్ఐ ఆసుపత్రిలో సోమవారం ప్రమాదం జరిగింది. భవనం మరమ్మతులు చేస్తుండగా.. సెంట్రింగ్ కుప్పకూలింది. శ్లాబ్ పెచ్చులు మీద పడడంతో ముగ్గురు కార్మికులు మరణించారు. ఈఎస్ఐలోని అత్యవసర విభాగంలో ఆధునీకరణ (రెనోవేషన్) పనులు చేస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదం జరిగిన వెంటనే ఆసుపత్రిలోని ఉన్నతాధికారులు ఘటన స్థలానికి చేరుకున్నారు. సిబ్బందితో కలిసి సహాయక చర్యల్లో చేపట్టారు.శ్లాబ్ పెచ్చులు మీద పడడంతో.. వాటిని తొలగించి కార్మికుల మృతదేహాలను బయటకు తీశారు. పోలీసులు సైతం ఘటన స్థలానికి చేరుకుని.. వివరాలు సేకరించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ ప్రమాదంలో మరణించిన వారి కుటుంబ సభ్యులు ఈఎస్ఐ ఆసుపత్రికి చేరుకున్నారు. మృతదేహాలను చూసి కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరు అవుతున్నారు.

# రూ. 29,500 కోట్ల పెట్టుబడి ప్రతిపాదన




**హైదరాబాద్ :** హైదరాబాద్‌లో జరిగిన "మధ్యప్రదేశ్‌లో పెట్టుబడి అవకాశాలు" వ్యాపార సదస్సు సందర్భంగా యాక్సిస్ ఎనర్జీ వెంచర్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ రూ. 29,500 కోట్ల విలువైన పెట్టుబడి ప్రతిపాదనను సమర్పించింది. ఈ సదస్సులో మధ్యప్రదేశ్ ప్రభుత్వం అందుకున్న రూ. 36,600 కోట్ల పెట్టుబడి ప్రతిపాదనలో ఇది అత్యధికం.ఎంపీ పెట్టుబడి ప్రవాహానికి అత్యధిక సహకారంయాక్సిస్ ఎనర్జీ ప్రతిపాదన, ఈ సదస్సులో సమర్పించబడిన అతిపెద్ద పెట్టుబడి ప్రతిపాదనలలో ఒకటి, భారతదేశంలో క్లీన్ ఎనర్జీ మౌలిక సదుపాయాలను విస్తరించాలనే కంపెనీ దీర్ఘకాలిక లక్ష్యంను ఇది పునరుద్ఘాటిస్తుంది.ఆర్థిక వృద్ధి మరియు ఉపాధిని మెరుగుపరచడంఈ కార్యక్రమంలో ప్రకటించిన పెట్టుబడి ప్రతిపాదనలు వివిధ మధ్యప్రదేశ్%-%హైదరాబాద్ బిజినెస్ మీట్‌లో రూ. 29,500 కోట్ల పెట్టుబడి ప్రతిపాదనను సమర్పించిన యాక్సిస్ ఎనర్జీరంగాలలో సుమారు 27,800 మందికి ఉపాధిని కల్పిస్తాయని మధ్యప్రదేశ్ ప్రభుత్వం ఆశిస్తోంది. రైలు , పారిశ్రామిక అభివృద్ధితో సహా మౌలిక సదుపాయాల రంగాలలో పురోగతిని కూడా రాష్ట్రం హైలైట్ చేసిందిపరిశ్రమ-ప్రభుత్వ అనుసంధా నతను బలోపేతం చేయడఈ సమావేశంలో గౌరవనీయులైన మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి సీనియర్ పరిశ్రమ ప్రతినిధులతో పూర్తి స్థాయి చర్చలు జరిపారు. దీర్ఘకాలిక పెట్టుబడులకు అను కూలమైన వాతావరణాన్ని పెంపొందించడానికి రాష్ట్రం యొక్క నిబద్ధతను పునరుద్ఘాటించారు. రాష్ట్రం యొక్క చురుకైన విధా నాన్ని యాక్సిస్ ఎనర్జీ అభినందిస్తుంది. స్వచ్ఛ ఇంధన వృద్ధిని నడిపించడంలో భాగస్వామ్యం కోసం ఎదురుచూస్తోంది.

# తెల్లాపూర్‌లో భారీగా గంజాయి పట్టివేత



**హైదరాబాద్:** హైదరాబాద్ శివార్లలోని తెల్లాపూర్‌లో భారీగా గంజాయి పట్టుబడింది. పశ్చిమబెంగాల్ నుంచి హైదరాబాద్‌కు గంజాయి స్మగ్లింగ్ చేస్తున్న ముఠాను తెల్లాపూర్‌లోని ఓ లేబర్ క్యాంప్‌లో మాదాపూర్ ఎస్‌వోటీ పోలీసులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. వారి నుంచి 42 కిలోల గంజాయిని సీజ్ చేశారు.దీని విలువ రూ.21 లక్షలు ఉంటుందని అధికారులు చెప్పారు. బెంగాల్‌కు చెందిన మితున్ భర్మా, సుడెన్ రాయ్, షేక్‌ను అరెస్టు చేశామని, ప్రధాన నిందుతుడు బిస్వా తప్పించుకున్నాడని తెలిపారు. వారి వద్ద గంజాయితోపాటు 5 ఫోన్లు సీజ్ చేశామన్నారు. నిందితుపై ఎన్డీపీఎస్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# ఆడపడుచుల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యం



**ఆదిలాబాద్ :** సామాజిక ఆర్థిక సాధికారికతలో మహిళలకు ఎవరూ సాటిరారని, ఆడబిడ్డల సంక్షేమమే ప్రాధాన్యంగా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని రాష్ట్ర సంస్కృతిక, పర్యాటక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు.సోమవారం ఆదిలాబాద్ జిల్లా కంద్రంలోని ఎస్టీయూ భవన్‌లో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని మంత్రి జూపల్లి, ఎంపీ నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్ తో కలిసి ప్రారంభించారు. అనంతరం అనుకుంట గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు పూర్తి చేసుకున్న భాస గంగమ్మకు చీర, సారె వస్త్రాలు పంపిణీ చేసి ఇందిరమ్మ గృహాన్నిమంత్రి ఎంపీ గోడం నగేష్ ఎమ్మెల్యే పాయల్ శంకర్, కలెక్టర్ రాజార్షి షా ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూమహిళలు గృహాలకు పరిమితం కాకుండా ఆర్థిక సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నారని గుర్తుచేశారు. మహిళలు గౌరవంతో, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగేందుకు ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని అన్నారు. రాష్ట్రంలో అమలు అవుతున్న పథకాలు ఇప్పటికే లక్షలాది కుటుంబాలకు ప్రయోజనం చేకూరుస్తున్నాయని మంత్రి వెల్లడించారు. మహిళల ఆదాయ వనరులను పెంపొందించేందుకు, యజమానులను చేసేందుకు ఆర్టీసీ బస్సులు, సోలార్ పవర్ ప్లాంట్లు, పెట్రోల్ పంపుల ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఇందువల్ల కుటుంబ ఆర్థిక స్థిరత్వం సాధ్యమవుతుందని పేర్కొన్నారు.4.5 లక్షల ఇందిరమ్మ గృహాలకు కార్యాచరణ.రాష్ట్రంలో గూడు లేని పేదల కోసం 4.50 లక్షల ఇళ్ల నిర్మాణానికి రూ. 22 వేల కోట్లు కేటాయించామని, ప్రతి నియోజకవర్గంలో 3,500 గృహాలు నిర్మాణ దశలో ఉన్నాయని తెలిపారు. పేద కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకుని పొదుపు సంస్కృతి అలవర్చుకోవాలని సూచించారు.బొట్టుపెట్టి.. ఇందిరమ్మ చీరల పంపిణీ.అనంతరం కార్యక్రమంలో భాగంగా ఇందిరమ్మ చీరల పంపిణీతో పాటు మహిళా సంఘాలకు రూ. 21.83 స్వయం శక్తి రుణాల చెక్కు లను మంత్రి అందజేశారు. ఆదిలాబాద్ లోని కైలాసనగర్లో రూ. 25 లక్షల వ్యయంతో నిర్మించిన దివ్యాంగుల సంక్షేమ భవనాన్ని మంత్రి జూపల్లి ప్రారంభించారు. రూ.3.55 కోట్లతో బీటీ రోడ్లకు శంకుస్థాపన..! అదిలాబాద్ జిల్లా () సోనాల మండల కేంద్రం లో ఎస్టిఎస్డిఎఫ్ పథకం కింద గుడిహత్నూర్ నుండి లింగాపూర్, మల్కాపూర్ వరకు బీటీ రోడ్డు పనులకు మంత్రి జూపల్లి భూమిపూజ చేశారు. రూ.93లక్షల అంచనాతో సోనాలలో సీసీ రోడ్డు పనులకు మంత్రి శంకుస్థాపన గావించారు. ఈ సందర్భంగా అక్కడి ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మంత్రి జూపల్లిని మర్యాదపూర్వకంగా కలిసి అభివృద్ధి పనుల గురించి వివరించారు. మంత్రి వెంట ఎమ్మెల్యే వెద్మ బొజ్జు, డీసీసీబీ చైర్మన్ బోజరెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నర్సయ్య, ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్లు రాజేశ్వర్, శ్యామలాదేవి, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి యువరాజ్, డీఆర్‌డీఓ రవీందర్, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# పంచసూత్రాల ద్వారా రైతులకు మేలు చేస్తాం




**అమరావతి, నవంబర్ 24:** రైతులకు పంచసూత్రాల ద్వారా మేలు చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. (సోమవారం) కృష్ణా జిల్లా ఘంటసాలలో 'రైతన్నా మీకోసం' కార్యక్రమాన్ని మంత్రి ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమంపై మంత్రి మాట్లాడుతూ.. నేటి నుంచి 29 వరకు ప్రతి రైతు ఇంటికి వెళ్లి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. వ్యవసాయాన్ని మరింత అభివృద్ధి చేయడం ద్వారా అన్నదాతలకు ఇంకా మేలు చేకూర్చేలా పంచ సూత్రాలను అమలు చేయబోతున్నామన్నారు.వచ్చే నెల 3న ప్రతి పరిధిలో వర్క్‌షాపులు నిర్వహణ ఉంటుందని తెలిపారు. నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటల సాగు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వ మద్దతు, రైతులకు అవగాహన కార్యక్రమాలే ప్రధాన అంశాలన్నారు. వ్యవసాయ, ఉద్యాన, పట్టు, ఆక్వా, పాడి, పౌల్ట్రీ, గొర్రెల పెంపకందారులందరికీ అవగాహన కల్పించేలా వర్క్ షాపులో దిశా నిర్దేశం చేస్తామన్నారు.17 నెలలుగా రైతుల్ని, వ్యవసాయాన్ని ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు. రైతన్న మీకోసం కార్యక్రమాలను రైతు సేవా కేంద్రాల సిబ్బంది ముందుండి నడిపించాలని, ప్రతి రైతు సేవా కేంద్రంలో కార్యాచరణ ప్రణాళిక అమలు చేయాలని మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశించారు.

# జగన్ అండ్ కో కుట్రలు, కుతంత్రాలతో రగిలిపోతున్నారు



**అమరావతి, నవంబరు 24 :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పై ఏపీ మంత్రి అనగాని సత్యప్రసాద్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ అండ్ కోకు కుట్రలు, కుతంత్రాలతో పాటు కుళ్లు, ఈర్ష్య, అసూయలు బాగా పెరిగిపోతు న్నాయని ఎద్దేవా చేశారు. (సోమవారం) అమరావతి వేదికగా మీడియాతో మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడారు. కూటమి ప్రభుత్వ పాలనలో రైతులు సంతోషంగా ఉంటే ఓర్వలేక పోతున్నారని మండిపడ్డారు. పంచ సూత్రాల పేరుతో తమ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కృషి చేస్తోందని తెలిపారు మంత్రి అనగాని సత్యప్రసాద్.తమ ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి అసూయతో జగన్ అండ్ కో రగిలిపోతు న్నారని దెప్పిపొడిచారు. జగన్ రెడ్డి పాలనలో రైతులకు ఆత్మహత్యలే శరణ్యమయ్యాయని విమర్శిం చారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఏడాదికి సగటున 700 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.సీఎం చంద్రబాబు తన విజనరీతో రైతులకు పంచ సూత్రాలను అందిస్తున్నారని చెప్పుకొచ్చారు. పంచ సూత్రాల ద్వారా రైతులు తమ ఉత్పత్తులతో ప్రపంచ మార్కెట్‌తో పోటీ పడతారని వివరించారు. నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్ ద్వారా రైతులు రారాజులుగా మారతారని చెప్పుకొచ్చారు. దీన్ని తట్టుకోలేకే జగన్ పంచ సూత్రాలపై పడి పడి ఏడుస్తున్నారని మంత్రి అనగాని సత్యప్రసాద్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# డిప్యూటీ సీఎం పవన్ పర్యటనలో తెలుగు తమ్ముళ్ల మధ్య ఫైట్



**రాజమండ్రి, నవంబర్ 24:** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పర్యటనలో తెలుగు తమ్ముళ్ల మధ్య గొడవ జరిగింది. ఎయిర్‌పోర్టులోకి రాజానగర్ టీడీపీ ఇన్‌ఛార్జి బొడ్డు వెంకటరమణను అనుమతించకపోవడంపై పోలీసు లతో వాగ్వాదానికి దిగారు. సీఎం ప్రోగ్రాం కమిటీ సమన్వయకర్త పెందుర్తి వెంకటేష్‌ను ఎలా అనుమతించారంటూ పోలీసులతో బొడ్డు వర్గం గొడవకు దిగింది. కాగా. జిల్లా పర్యటనలో భాగంగా ఉపముఖ్యమంత్రి పవన్ (సోమవారం) రాజమండ్రి ఎయిర్‌పోర్టుకు వచ్చారు. ద్వారకాతిరుమల మండలం ఐ ఎస్. జగన్నాథపురం లక్ష్మి నరసింహ స్వామిని దర్శించుకునేందుకు పవన్ రాజమండ్రికి చేరుకున్నారు.విమానాశ్రయంలో పవన్‌ను కలిసేందుకు ముఖ్యమంత్రి ప్రోగ్రామ్ కోఆర్డినేటర్‌గా ఉన్న పెందుర్తి వెంకటేశ్ వర్గీయులు, రాజానగరం టీడీపీ నియోజవర్గ ఇన్‌ఛార్జి బొడ్డు వెంకటరమణ చౌదరి వర్గీయులు వచ్చారు. అయితే పవన్‌ను కలిసేందుకు పెందుర్తి వర్గీయులను ఎయిర్‌పోర్టు టెర్మినల్‌లోకి పోలీసులు అనుమతించారు. కానీ బొడ్డు వెంకటరమణ వర్గీయులను మాత్రం లోనికి అనుమతించని పరిస్థితి. దీంతో వారు పోలీసులతో వాగ్వివాదానికి దిగారు. పెందుర్తి వర్గీయులను ఎయిర్‌పోర్టులోకి ఎలా అనుమతించారు?.. వాళ్లకు ప్రోటోకాల్ ఉందా? అని ప్రశ్నించారు.తమను ఎందుకు అనుమతించడం లేదని బొడ్డు వర్గీయులు ఫైర్ అయ్యారు. ఈ పరిస్థితుల్లో పెందుర్తి వర్గానికి చెందిన టీడీపీ నేతలు ఎయిర్‌పోర్టులో నుంచి బయటకు వచ్చారు. దీంతో ఇరు వర్గాలు పరస్పరం వాగ్వివాదానికి దిగాయి. బూతులు తిట్టుకోవడమే కాకుండా కొట్టుకునే స్థాయికి రెండు వర్గాల నేతలు వెళ్లారు. వెంటనే పోలీసులు జోక్యం చేసుకుని ఇరువర్గాల నేతలను విడదీయడంతో పరిస్థితి సర్దుమణిగింది.

# చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి అస్వస్థత ఏమైందంటే



**విజయవాడ, నవంబరు 24 :** వైసీపీ కీలక నేత చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిఅస్వస్థతకు గురయ్యారు. హుటాహుటిన ఆయనను వైద్య పరీక్షల కోసం విజయవాడ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. గతకొంతకాలంగా వెరికోస్ వెయిన్స్‌తో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి బాధపడుతున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే చెవిరెడ్డి అస్వస్థతకు గురైనట్లు సమాచారం. ఆస్పత్రిలో ఆయనకు వైద్యం అందిస్తు న్నారు. అనంతరం డాక్టర్లు మీడియాకు చెవిరెడ్డి ఆరోగ్య పరిస్థితి గురించి వివరాలు వెల్లడించే అవకాశాలు ఉన్నాయి. కాగా, వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలో జరిగిన ఏపీ లిక్కర్ స్కాం వెలుగులోకి వచ్చిన విషయం తెలిసిందే. ఈ కేసులో సంచలన విషయాలు బయటపడ్డాయి. ఈ కేసును సిట్ అధికారులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అప్పగించారు. ఈ వ్యవహారంలో కీలకంగా ఉన్న వారిని సిట్ అధికారులు అరెస్ట్ చేశారు. సిట్ అధికారులు అరెస్ట్ చేసిన వారిలో చెవిరెడ్డి కూడా ఉన్నారు. ఆయనను పలు దఫాలుగా సిట్ అధికారులు విచారణ చేశారు. ఈ విచారణలో కీలక విషయాలు వెలుగులోకి వచ్చినట్లు వార్తలు వచ్చాయి. మద్యం స్కాం ద్వారా చెవిరెడ్డి, ఆయన కుటుంబ సభ్యులు భారీస్థాయిలో ఆస్తులను కొనుగోలు చేసినట్లు అధికారులు గుర్తించారు. ఈ ఆస్తులను జప్తుచేయాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలోనే అధికారులకు ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీ చేసింది.

# జగన్ హయాంలో రైతులు నష్టపోయారు




**ఢిల్లీ, నవంబరు 24 :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి తెలుగుదేశం పార్టీ విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు ) స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. జగన్ హయాంలోని ఐదేళ్లలో రైతుల కోసం చేసిన మంచి పనులు ఏమున్నాయని ప్రశ్నించారు. జగన్ పాలనలో రైతులు తీవ్రంగా ఇబ్బంది పడ్డారని ధ్వజమెత్తారు. అన్నదాతలు వైసీపీ హయాంలో చాలా నష్టపోయారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వంలో రెండు విడతలుగా 'అన్నదాత సుఖీభవ' నిధులు విడుదల చేశామని స్పష్టం చేశారు. (సోమవారం) ఢిల్లీ వేదికగా మీడియాతో మాట్లాడారు ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు. రైతులకు ఇప్పటికే రూ.14,000 ఇచ్చామని చెప్పుకొచ్చారు. త్వరలో మూడో విడతగా రూ.6,000 విడుదల చేస్తామని పేర్కొన్నారు. మొత్తం సంవత్సరానికి రూ.20,000 అన్నదాతలకు సహాయం చేశామని తెలిపారు. ప్రకృతి విపత్తుల్లో సీఎం నారా చంద్రబాబు నాయుడు స్వయంగా ఫీల్డ్‌లోకి వచ్చి చర్యలు చేపట్టారని గుర్తుచేశారు. రైతాంగం ఎన్డీఏ నాయకత్వానికి పూర్తిగా అనుకూలంగా ఉందని తెలిపారు. జగన్ నాంపల్లి కోర్టుకు హాజరు కావడాన్ని కూడా పూర్తిగా రాజకీయ ర్యాలీగా మార్చారని విమర్శలు చేశారు ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు.ఏపీకి పెట్టుబడులు భారీగా వస్తున్నా యని. ఇదంతా చంద్రబాబు నాయకత్వం వల్లే సాధ్యమవు తోందని వివరించారు. విశాఖపట్నంలో నిర్వహించిన సమ్మిట్‌లో రూ.12 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని గుర్తుచేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఏపీ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తున్నారని చెప్పుకొచ్చారు. ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ల ఆధ్వర్యంలో ఏపీ అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందని పేర్కొన్నారు. సీఎం సతీమణి నారా భువనేశ్వరి ప్రజల్లో మమేకమై వారి ప్రశంసలు అందుకుంటున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్‌ను నెంబర్ వన్ రాష్ట్రంగా చేస్తామని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు పేర్కొన్నారు.

# స్మార్ట్ ఫ్యామిలీ కార్డ్ ఇదే మా లక్ష్యం




**అమరావతి:** ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్‌మెంట్ సిస్టంపై అధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కుటుంబ సమగ్ర సమాచారంతో స్మార్ట్ ఫ్యామిలీ కార్డ్ ఉంటుందన్నారు. రియల్ టైమ్ గవర్నెన్స్ డేటా లేక్‌తో కుటుంబం, వ్యక్తుల వివరాలను సేకరించాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ పథకాలు, పౌరసేవల పర్యవేక్షణకు స్మార్ట్ ఫ్యామిలీ కార్డ్ ఒక్కటే ఉంటుందని తెలిపారు. కుటుంబ సాధికారిత కోసం ఈ వ్యవస్థను వినియోగించాలని చంద్రబాబు సూచించారు. కుటుంబం ఒక యూనిట్‌గా ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్‌మెంట్ సిస్టం అమలు చేయాలని సీఎం పేర్కొన్నారు.జూన్ నాటికి స్మార్ట్ ఫ్యామిలీ కార్డ్ రాష్ట్రంలోని 1.4 కోట్ల కుటుంబాలకు జూన్ నాటికి క్యూఆర్ కోడ్‌తో కూడిన ఫ్యామిలీ కార్డును జారీ చేయాలని అధికారులకు సూచించారు. 25 రకాల సేవలతో పాటు పీ4 లాంటి అంశాలను అందులో చేర్చాలని తెలిపారు. ఆర్టీజీఎస్ వద్ద ఉన్న సమాచారాన్ని ప్రామాణికంగా తీసుకుని ఇతర ప్రభుత్వ శాఖలు వినియోగించుకోవాలని చెప్పారు. స్టాటిక్ డేటా, డైనమిక్ డేటా వివరాలను కూడా ఎప్పటికప్పుడు నమోదు చేసేలా చూడాలన్నారు.ఇదే మా లక్ష్యం వాక్సినేషన్, ఆధార్, ఎఫ్‌బీఎంఎస్ ఐడీ, కుల ధృవీకరణ, పౌష్టికాహారం, రేషన్ కార్డు, స్కాలర్‌షిప్, పెన్షన్లు సహా వేర్వేరు ప్రభుత్వ పథకాలు, సేవలకు సంబంధించిన వివరాలన్నీ ఈ కార్డు ద్వారా ట్రాకింగ్ జరిగేలా చూడాలన్నారు. కేవలం పెన్షన్లు, రేషన్ వంటి పథకాల వివరాలకు మాత్రమే ఈ ఎఫ్‌బీఎంఎస్ వ్యవస్థను పరిమితం చేయొద్దని, పౌరులకు చెందిన అన్ని వివరాలనూ నమోదు చేసేలా ఈ కార్డు ఉండాలని ఆదేశించారు. సుపరిపాలనలో భాగంగా ఈ కార్డు ద్వారా అర్హులైన వారందరికీ పథకాలు అందించటంతో పాటు సులభంగా పౌర సేవలు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. కొన్ని పథకాలకు లబ్దిదారుల ఎంపికలో ఎదురవుతున్న సవాళ్లు కూడా ఈ వ్యవస్థ ద్వారా పరిష్కారం అవుతాయని స్పష్టం చేశారు.ఎప్పటికప్పుడు అప్డేట్ అవ్వాలిపట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో స్వర్ణాంధ్ర విజన్ యూనిట్ ద్వారా కుటుంబ వివరాలు ఎప్పటికప్పుడు అప్డేట్ అయ్యేలా చూడాలన్నారు. ఫ్యామిలీ కార్డును స్మార్ట్ కార్డుగా జారీ చేయాలని, ఒకే కార్డు ద్వారా పౌరులు అన్ని ప్రభుత్వ సేవల్ని, పథకాలను అందేలా చూడాలని స్పష్టం చేశారు. ఆధార్ సహా అన్ని వివరాలు ఈ ఒక్క కార్డు ద్వారానే తెలిసేలా రూపొంది ంచాలని చెప్పారు. 2026 జనవరి నాటికి పూర్తి సమాచారాన్ని క్రోడీకరించి జూన్‌లోగా కార్డులు పంపిణీ చేసేందుకు చర్యలు సీఎం చంద్రబాబు అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు.

# చ్చిన మాట నిలబెట్టుకున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



**ఏలూరు జిల్లా:** ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇచ్చిన మాట నిలబె ట్టుకున్నారు. గత పర్యటనలో ఏలూరు జిల్లా, ఐ.ఎస్. జగన్నా థపురం శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి దర్శనానికి వచ్చిన సంద ర్భంలో ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని, ఆలయ ప్రదక్షిణ మం డప నిర్మాణంతోపాటు గ్రామం నుంచి కొండ పైకి వెళ్లేందుకు రోడ్డు నిర్మిస్తానని హామీ ఇచ్చారు. ఆలయ అభివృద్ధి అంశాన్ని మంత్రివర్గం దృష్టికి తీసుకువెళ్లారు. ఆలయ అభివృద్ధికి ప్రత్యేక నిధుల కేటాయించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని కోరారు. ఇందుకు అనుగుణంగా ఆలయ అభివృద్ధికి రూ. 8.7 కోట్ల నిధులు ప్రభుత్వం నుంచి మంజూరు చేయించారు. ఆలయానికి అనుబంధంగా అభివృద్ధి పనులు చేపట్టేందుకు 30 ఎకరాల భూమిని ప్రభుత్వం నుంచి ఇప్పించారు.సోమవారం ఐ.ఎస్.జ గన్నాథపురం పర్యటనలో భాగంగా పవన్ కల్యాణ్ .. జిల్లా ఇంఛార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ తో కలసి శ్రీ లక్ష్మీ నరసిం హస్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం రూ. 3.5 కోట్ల దేవాదాయ శాఖ నిధులతో ఆలయ ప్రాంగణంలో నిర్మించనున్న ప్రదక్షణ మండపానికి, రూ. 3.7 కోట్ల పంచాయతీరాజ్ రోడ్ అసెట్స్ నిధులతో ఐ.ఎస్. జగన్నాథపురం గ్రామం నుంచి ఆల యానికి వెళ్లేందుకు నూతన రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేసి, శిలాఫలకాలు ఆవిష్కరించారు. దీంతో పాటు ఇప్పటికే ఆర్ అండ్ బి శాఖ సహాయంతో పొంగుటూరు, లక్కవరం మధ్య గోతుల మయంగా ఉన్న రహదారికి రూ.1.5 కోట్లతో మర మ్మతులు చేయించారు. ఏలూరు జిల్లా పర్యటనలో భాగంగా ఈ రహదారిని పరిశీలించారు.30 ఎకరాల భూమి పత్రాలు ఆలయ అధికారులకు అందజేత..శతాబ్దాల చరిత్ర కలిగిన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయాన్ని అభివృద్ధి చేసే దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. పవన్ కళ్యాణ్ గత పర్యటన సందర్భంగా ఆలయ పరిసరాల్లో అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రభుత్వం నుంచి భూమి ఇప్పిస్తానని మాటిచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం 30 ఎకరాల భూ కేటాయింపుకి సంబంధించిన పత్రా లు సోమవారం పవన్ కళ్యాణ్ గారు ఆలయ అధికారులకు అందజే శారు. ఇచ్చిన మాట నిలబెట్టుకున్న పవన్ కళ్యాణ్ కు చుట్టు పక్కల గ్రామాల ప్రజలు హర్షధ్వానా లతో ధన్యవాదాలు తెలియజేశారు.పూల వర్షం.. కూలీలతో పవన్ కల్యాణ్ ముచ్చ ట్లు.అంతకు ముందు పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టేందుకు ఐ.ఎస్. జగన్నాథపురం వచ్చిన పవన్ కళ్యాణ్ కు ప్రజలు దారి పొడవునా పూల వర్షంతో స్వాగతం పలికారు. రాజవరం, యర్రంపేట, గవరవరం, ఐ.ఎస్. జగన్నాథపురం గ్రామాల్లో ఆడపడుచులు పవన్ కళ్యాణ్ కు హారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పలువురు తమ సమస్యలను తెలియచేసేందుకు ముందుకు రాగా వారి వద్దకు వెళ్ళి వినతి పత్రాలు స్వీకరించి, వివరాలు తెలుసుకున్నారు. తిరుగు ప్రయాణంలో పొలాల్లో పని చేసుకుంటున్న కూలీలను ఆప్యాయంగా పలకరించి, వారితో ఫొటోలు దిగారు.

# పిల్లలకు నైతిక విలువలు చాలా అవసరం



**విజయవాడ, నవంబర్ 24:** నైతిక విలువలు, సమాజంలో మార్పుకు సంబంధించి సలహాదారుగా చాగంటి కోటేశ్వర రావును తీసుకున్నామని మంత్రి నారా లోకేష్ అన్నారు. (సోమవారం) తుమ్మలపల్లి కళాక్షేత్రంలో విలు వలు, విద్యా సదస్సులో మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం, పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. చాగంటికి క్యాబినెట్ ర్యాంక్ ఇచ్చి సలహాదారుగా నియమించామని తెలిపారు. చాగంటి కోటేశ్వరరావు ప్రభుత్వ వాహనం వాడలేదని.. సొంతంగానే తన ఫోన్ బిల్లు చెల్లిస్తున్నారని చెప్పుకొచ్చారు. బడిలో పిల్లలకు ఆట పాటలు చదువుతో పాటు నైతిక విలువలు అందించాలని సూచించారు. ఆటోమిక్ ఎనర్జీని విద్యుత్ తయారీకి వాడితే దేశం అంతా ఘనంగా వెలుగుతుందని.. అదే ఆటోమిక్ ఎనర్జీని బాంబు తయారీకి వాడితే హిరోషిమా నాగసాకిలా తయారవుతుందని అన్నారు.ప్రభుత్వం పుస్తకాలు రూపొందిస్తోందన్నారు. ఇంట్లో నుంచి మార్పు మొదలవ్వాలని.. తల్లిదండ్రులు ఈ బాధ్యత తీసుకోవాలని కోరారు. మార్కులు తక్కువగా వచ్చాయని ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి సరికాదని మంత్రి లోకేష్ అన్నారు. జీవితంలో అవమానాలు సహజమని.. లక్ష్యంతో పనిచేస్తే విజయం సాధించగలమని చెప్పుకొచ్చారు. మహిళలను గౌరవించినప్పుడు సమాజం బాగుపడుతుందని తెలిపారు. వెబ్ సిరీస్‌లోనూ మహిళలను అగౌరవంగా చూపకూ డదన్నారు. మగవారు, మహిళలు ఇద్దరు సమానమే అని స్పష్టం చేశారు. పిల్లలను చూస్తే దేవుడిని చూసినట్టు ఉంటుందని.. వాళ్ళని బాగా చూసుకోవాలని పేర్కొన్నారు. డ్రగ్స్‌పై తమ ప్రభుత్వం యుద్ధం ప్రకటించిందని.. దీన్ని అంతా సీరియస్‌గా తీసుకోవాలన్నారు. మార్కులు తక్కువగా వచ్చాయని ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి సరికాదన్నారు. జీవితంలో అవమానాలు సహజమని.. లక్ష్యంతో పనిచేస్తే విజయం సాధించగలమని చెప్పుకొచ్చారు. టీచర్ల సమస్యలు చాలా వరకు పరిష్కరించామని తెలిపారు. కేజీ నుంచి పీజీ వరకు కరికులంలో మార్పులు తెస్తున్నామన్నారు. పుస్తకాల్లో ప్రజాప్రతినిధుల ఫోటోలు.. జీవితంలో అవమానాలు సహజమని.. లక్ష్యంతో పనిచేస్తే విజయం సాధించగలమని చెప్పుకొచ్చారు. మహిళలను గౌరవించినప్పుడు సమాజం బాగుపడుతుందని తెలిపారు. వెబ్ సిరీస్‌లోనూ మహిళలను అగౌరవంగా చూపకూ డదన్నారు. మగవారు, మహిళలు ఇద్దరు సమానమే అని స్పష్టం చేశారు. జీవితంలో అవమానాలు సహజమని.. లక్ష్యంతో పనిచేస్తే విజయం సాధించగలమని చెప్పుకొచ్చారు. మహిళలను గౌరవించినప్పుడు సమాజం బాగుపడుతుందని తెలిపారు. వెబ్ సిరీస్‌లోనూ మహిళలను అగౌరవంగా చూపకూ డదన్నారు. మగవారు, మహిళలు ఇద్దరు సమానమే అని స్పష్టం చేశారు. పార్టీ రంగులు లేవన్నారు. ప్రభుత్వం బాధ్యతగా పనిచేస్తోందని మంత్రి తెలిపారు.తల్లిదండ్రులు పెట్టుకున్న బాధ్యతను పిల్లలు నిలబెట్టుకోవాలని సూచనలు చేశారు. పుట్టపర్తిలో సత్యసాయి బాబా జయంతి కార్యక్రమంలో పాల్గొన్నట్లు తెలిపారు. అక్కడకు వచ్చిన పిల్లలు ఓ చిన్న కాగితం చెత్తను కూడా వేయకుండా జాగ్రత్తగా అన్నింటిని చెత్తబుట్టలో వేయడం చాలా గొప్పవిషయమని కొనియాడారు. ఈ తరహా క్రమశిక్షణ అందరికీ రావాలన్నారు. అన్ని నియోజకవర్గాల్లో నైతిక విలువలపై ప్రసంగాలు చేయాలని చాగంటి కోటేశ్వర రావును మంత్రి నారా లోకేష్ కోరారు. కాగా.. ఈ సదస్సులో విద్యార్థులను ఉద్దేశించి ప్రభుత్వ సలహాదారు, ప్రవచన ప్రముఖులు చాగంటి కోటేశ్వర రావు ప్రసంగించారు. మంత్రి లోకేష్‌తో పాటు ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు, విద్యాశాఖ కార్యదర్శి సదస్సులో పాల్గొన్నారు.

# గువాహటి టెస్టుపై సౌతాఫ్రికా పట్టు




## ఘోర పరాజయం దిశగా టీమిండియా
## పెవిలియన్‌కు క్యూ కట్టిన భారత బ్యాటర్లు
## 201 పరుగులకే ఆలౌటైన భారత్
## మార్కో యాన్సెన్ 6 వికెట్లతో విజృంభణ
## సౌతాఫ్రికా రెండో ఇన్నింగ్స్‌లో 26/0

గువాహటి వేదికగా భారత్‌తో జరుగుతున్న టెస్టులో సౌతాఫ్రికా పట్టుబిగించింది. ఆల్‌రౌండ్ షోతో భారీ ఆధిక్యం దిశగా సాగిపోతుంది. మూడో రోజు ఆట ముగిసేసరికి సౌతాఫ్రికా రెండో ఇన్నింగ్స్‌లో ఆ జట్టు 26/0 స్కోరుతో నిలిచింది. క్రీజులో రికెల్‌టన్ (13), మార్‌క్రమ్ (12) ఉన్నారు. దీంతో ప్రస్తుతం సౌతాఫ్రికా 314 పరుగుల ఆధిక్యంలో కొనసాగుతోంది. బుమ్రా వేసిన ఇన్నింగ్స్ తొలి ఓవర్‌లో మార్‌క్రమ్‌కు లైఫ్ వచ్చింది. అతడు ఇచ్చిన కాస్త కష్టతరమైన క్యాచ్‌ను, సెకండ్ స్లిప్‌లో ఉన్న కేఎల్ రాహుల్ అందుకోవడానికి బాగానే ప్రయత్నించినా విఫలమయ్యాడు. అంతకుముందు 9- 0 స్కోర్‌తో మూడో రోజు ఆట ప్రారంభించిన టీమ్‌ఇండియా 201 పరుగులకే కుప్పకూలింది. సౌతాఫ్రికా పేసర్ మార్కో యాన్సెన్ 6 వికెట్లతో విజృంభించాడు. భారత్ టాప్ ఏడుగురు బ్యాటర్లలో ఓపెనర్ యశస్వీ జైస్వాల్ (58 పరుగులుబీ 97 బంతుల్లో 7%ఇ4, 1ఇ%6) ఒక్కడే రాణించాడు. మిగతా బ్యాటర్లంతా విఫలమయ్యారు. భారత్ తొలి ఇన్నింగ్స్‌లో ఒక దశలో 95/1తో మెరుగైన స్థితిలోనే కనిపించింది. కానీ ఆ తర్వాతే ఆట పూర్తిగా మారిపోయింది. టీమ్‌ఇండియా టపటపా వికెట్లు చేజార్చుకొని 122- 7తో పీకల్లోతు కష్టాల్లో పడింది. కేఎల్ రాహుల్ (22 పరుగులు), సాయి సుదర్శన్ (15 పరుగులు) విఫలమయ్యారు. ధ్రువ్ జురెల్ డకౌట్ కాహా (0), రిషభ్ పంత్ (7 పరుగులు), రవీంద్ర జడేజా (6 పరుగులు), నితీశ్ కుమార్ రెడ్డి (10 పరుగులు) ఘోరంగా విఫలమయ్యారు. చివర్లో వాషింగ్టన్ సుందర్ (48 పరుగులుబీ 92 బంతుల్లో 2%ఇ4, 1ఇ%6), కుల్దీప్ యాదవ్ (19 పరుగులుబీ 134 బంతుల్లో) పోరాడారు. ఈ జోడీ ఎనిమిదో వికెట్‌కు 72 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పింది. దీంతో భారత్ స్కోర్ 200ం దాటగలిగింది. సౌతాఫ్రికా బౌలర్లలో మార్కో యాన్సెన్ 6 వికెట్లతో భారత్‌ను దెబ్బకొట్టగా, సైమన్ హర్మర్ 3, కేశవ్ మహరాజ్ ఒక వికెట్ తీశారు. తొలి ఇన్నింగ్స్‌లో సౌతాఫ్రితా తొలుత 489 పరుగుల భారీ స్కోర్ చేయగా, భారత్ 201 పరుగులకే ఆలౌటైంది. రూల్స్ ప్రకారం భారత్ ఫాలో ఆన్ తప్పించుకోవాలంటే 290 పరుగులు చేయాల్సి ఉంది. కానీ, 201 పరుగులకే కుప్పకూలింది. దీంతో భారత్ ఫాలో ఆన్ ఆడాల్సి ఉంది. కానీ, 288 పరుగులు వెనుకంలో ఉన్న భారత్‌ను ఫాలోఆన్ ఆడించడానికి అవకాశం ఉన్నా సౌతాఫ్రికా రెండో ఇన్నింగ్స్ ఆడటానికే మొగ్గుచూపింది. బ్యాటింగ్‌లో ఔటాఫ్ సిలబస్‌లా దూసుకొచ్చి దుమ్మురేపిన మార్కో జాన్సెన్.. బౌలింగ్‌లోనూ నాలుగు వికెట్లతో భారత్ పతనాన్ని శాసించాడు. అతనికి తోడు సిమన్ హర్మర్ రెండు వికెట్లతో చెలరేగాడు. దాంతో టీమిండియాకు కోలుకోలేని దెబ్బపడింది. ఇన్నింగ్స్ తేడాతో ఘోరపరాజయాన్ని మూటగట్టుకునే దిశగా భారత్ సాగుతోంది. రెండో ఇన్నింగ్స్‌లో అద్భుతం చేసి రెండు రోజుల పాటు బ్యాటింగ్ చేస్తే తప్పా ఈ మ్యాచ్‌లో భారత్ ఓటమి నుంచి గట్టెక్కే అవకాశాలు లేవు. ఈ మ్యాచ్‌లో ఓడినా.. డ్రా చేసుకున్నా సిరీస్ 1-0తో సౌతాఫ్రికా కైవసం అవుతుంది. తొలి మ్యాచ్‌లో భారత్ 30 పరుగుల తేడాతో ఓటమిపాలైన సంగతి తెలిసిందే. అదే జరిగితే గౌతమ్ గంభీర్ కోచింగ్ కెరీర్‌లోనే ఈ పరాజయం ఓ మాయని మచ్చగా మిగిలిపోతుంది. ఇప్పటికే న్యూజిలాండ్‌తో సొంతగడ్డపై 0-3తో క్లీన్ స్వీప్ అయిన భారత్.. మరో ఘోర పరాజయాన్ని ఖాతాలో వేసుకుంటుంది. ఈ ఓటమితో డబ్ల్యూటీసీ ఫైనల్ చేరే అవకాశాలు కూడా సన్నగిల్లుతాయి.

# స్మృతి పెళ్లి వాయిదా!

టీమిండియా వైస్ కెప్టెన్ స్మృతి మంధాన పెళ్లి పెటాకులు అయిందా అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. ఆదివారం బెంగళూరు వేదికగా జరగాల్సిన పెళ్లి మంధాన తండ్రి అనారోగ్యంతో వాయిదా పడిన సంగతి తెలిసిందే. వివాహ వేడుకల్లో శ్రీనివాస్ మంధాన చాతి నొప్పికి గురవ్వడంతో అతన్ని హుటాహుటిన ఆసుపత్రికి తరలించి పెళ్లిని వాయిదా వేసారు. అంతేకాకుండా స్మృతి మంధాన కాబోయే భర్త పలాష్ ముచ్చల్ కూడా అస్వస్థతకు గురైనట్లు వార్తలు వచ్చాయి. అయితే తాజాగా మంధాన సోషల్ మీడియా ఖాతాల్లో పెళ్లికి సంబంధించిన వీడియోలను తొలగించడం చర్చనీయాంశమైంది. పెళ్లికి ముందు పలాష్ ముచ్చల్ ప్రపోజ్ చేసిన వీడియోతో పాటు సహచర క్రికెటర్లతో కలిసి చేసిన రీల్స్‌ను కూడా మంధాన తొలగించింది. ముఖ్యంగా తమ ఎంగేజ్‌మెంట్‌ను ధ్రువీకరిస్తూ ఇటీవల స్మృతి మంధాన తన ఇన్‌స్టాలో ఓ వీడియోను షేర్ చేసింది. సహచర క్రికెటర్లతో కలిసి 'సమజ్ హెూ హై గయా' బాలీవుడ్ సాంగ్‌కు స్మృతి మంధాన డ్యాన్స్ చేసింది. ఈ సందర్భంగా తన వేలికి ఉన్న ఎంగేజ్‌మెంట్ రింగ్ చూపించింది. ఇదే వీడియోను స్మృతి సహచర ప్లేయర్స్ జెమీమా, శ్రేయాంక పాటిల్ కూడా సోషల్ మీడియాలో షేర్ చేశారు. తాజాగా వారు కూడా ఈ వీడియోను తొలగించడం అనేక సందేహాలకు తావిస్తోంది. అయితే ఈ వీడియోలను స్మృతి మంధాన డిలీట్ చేసిందా హైడ్ చేసిందా అన్నదానిపై క్లారిటీ లేదు. భారత మహిళల వన్డే ప్రపంచకప్ గెలిచిన నవీ ముంబై మైదానంలో పలాశ్ ముచ్చల్ ప్రపోజ్ చేసిన సంగతి తెలిసిందే. మంధాన ఖాతాలో పెళ్లికి సంబంధించిన వీడియోలు మాయమవడంతో అనేక ఊహాగానాలు మొదలయ్యాయి. స్మృతి పెళ్లి పెటాకులు అయ్యిందా అనే ప్రచారం మొదలైంది. పెళ్లికి ఆటంకాలు ఎదురవ్వడంతో ఇరు కుటుంబాల మధ్య వివాదాలు తలెత్తాయా ఈ ఆటంకాలను హెచ్చరికగా భావించి పెళ్లిని వాయిదా వేసుకున్నారా అనే చర్చ జరుగుతోంది.

# ఐపీఎల్‌కు ఎంఎస్ ధోనీ, రోహిత్ శర్మ గుడ్‌బై!!







ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో ప్రతి సీజన్ ప్రారంభమయ్యే ప్రతిసారి.. ఎంఎస్ ధోనీకి ఇదే చివరి సీజన్ అంటూ అనేకసార్లు వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. కరోనా సంక్షోభం నుంచి అంటే 2020 నుంచి ధోనీ ఐపీఎల్‌కు కూడా రిటైర్మెంట్ ఇచ్చాడు అంటూ తెగ ట్రెండ్ చేస్తున్నారు. అయితే ఆయన గత ఐదేళ్లుగా ఐపీఎల్ ఆడుతూనే వచ్చాడు. కానీ, 2026 ఐపీఎల్ సీజన్ మాత్రం తలా ధోనికి చివరిదని అంటున్నారు. అయితే ఇది పుకారు మాత్రం కాదు. చెన్నై సూపర్ కింగ్స్ జట్టుకు చెందిన ఓ వ్యక్తి ఈ విషయాన్ని వెల్లడించారు. అయితే అతని పేరు మాత్రం బయటకు రానివ్వడం లేదు. ఇదే క్రమంలో ధోనిని ఈ సీజన్ ను రిటైన్ చేసుకున్నా.. కొత్తగా సంజూ శాంసన్‌ను రాజస్థాన్ జట్టు నుంచి సీఎస్కే తెచ్చుకున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో సంజూ కొత్త కెప్టెన్ అవుతాడనే వార్తలు వస్తున్న వేళ.. ధోనికి ఇదే చివరి సీజన్ అంటూ తెగ న్యూస్ వైరల్ అవుతుంది. ధోనితో పాటు మరికొందరు క్రికెటర్లకు ఇదే చివరి సీజన్ అంటూ చెబుతున్నారు. ఈ సీజన్ తర్వాత ఎంఎస్ ధోనీ రిటైర్మెంట్ తప్పనిసరి అంటూ వాదన వినిపిస్తుంది. ధోని 2026 ఐపీఎల్‌లో ఆడతాడని సీఎస్‌కే సీఈఓ కాశీ విశ్వనాథన్ ధృవీకరించారు. అయితే ఇదే తన చివరి ఐపీఎల్ సీజన్ అంటూ బలమైన సంకేతాలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే ధోని మోకాలి నొప్పి సమస్యతో బాధపడుతున్నారు. ఈ క్రమంలో రాజస్థాన్ రాయల్స్ నుంచి సంజూ సామ్సన్ సీఎస్కే కి మారడం చాలా కీలకంగా పరిగణిస్తున్నారు. వికెట్ కీపర్ స్థానంతో పాటు కెప్టెన్సీ నిర్వహించుకునేందుకు సంజూ పనికొస్తాడని సీఎస్కే మేనేజ్‌మెంట్ భావించినట్లు తెలుస్తోంది. ఈ విధంగా ధోనికి ప్రత్యామ్నాయంగా సంజూ శాంసన్ మారబోతున్నాడని బలమైన సంకేతం సీఎస్కే యాజమాన్యం నుంచి వినిపిస్తుంది. ధోని కాకుండా, మరో ఇద్దరు సీనియర్ భారత ఆటగాళ్లకు ఇది చివరి ఐపీఎల్ సిరీస్ అయ్యే అవకాశం ఉంది. గుజరాత్ టైటాన్స్ జట్టులో అట్టిపెట్టుకున్న ఫాస్ట్ బౌలర్ ఇషాంత్ శర్మ గత కొన్నేళ్లుగా మంచి ఫామ్‌లో లేడు. 2025 సీజన్‌లో అతను 7 మ్యాచ్‌లు ఆడి 4 వికెట్లు మాత్రమే పడగొట్టాడు. దీంతో పాటు అతని ఎకానమీ రేటు 11.80గా ఉంది. ఫిట్‌నెస్, వయస్సు కారణంగా ఇషాంత్ శర్మ 2026 సీజన్ తర్వాత రిటైర్ అయ్యే అవకాశం స్పష్టంగా కనిపిస్తుంది. గతేడాది ఐపీఎల్ సీజన్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టుకు నాయకత్వం వహించిన రహానే.. బ్యాటింగ్‌తో కొంతవరకు బాగా రాణించినప్పటికీ (12 మ్యాచ్‌ల్లో 390 పరుగులు) జట్టును విజయపథంలో నడిపించడంలో విఫలమయ్యాడు. దీంతో గత సీజన్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ ఎనిమిదో స్థానంలో నిలిచింది. అయినా కొందరి సన్నిహితుల సమాచారం ద్వారా రహానే కూడా వచ్చే సీజన్ తర్వాత రిటైర్మెంట్ ప్రకటించే అవకాశం ఉందని అంటున్నారు. ఇప్పటికే అంతర్జాతీయ టీ20లకు గుడ్‌బై చెప్పిన రోహిత్ శర్మ ఇప్పుడు ఐపీఎల్‌కు వీడ్కోలు చెప్పనున్నారని సమాచారం. ఈ టోర్నీకి రిటైర్మెంట్ చెప్పి.. పూర్తిగా వన్డేలపై దృష్టి పెట్టాలని చూస్తున్నట్లు తెలుస్తోంది. ఈ విధంగా రాబోయే వన్డే ప్రపంచకప్ టార్గెట్ పెట్టుకున్నట్లు అంటున్నారు.

# నవంబర్ 30న చరిత్ర సృష్టించనున్న కోహ్లీ-రోహిత్

భారత క్రికెట్ అభిమానులకు గుడ్ న్యూస్. సౌతాఫ్రికాతో త్వరలో జరగబోయే మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌తో స్టార్ ఆటగాళ్లైన రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ జోడీ ఒక అరుదైన చరిత్ర సృష్టించడానికి సిద్ధమవుతోంది. ఈ ఇద్దరు ఆటగాళ్లు అంతర్జాతీయ క్రికెట్‌లో ఇప్పటివరకు కలిసి 391 మ్యాచ్‌లు ఆడారు. ఇదే సంఖ్యలో క్రికెట్ దిగ్గజాలైన సచిన్ టెండూల్కర్, రాహుల్ ద్రవిడ్ జోడీ కూడా మ్యాచ్‌లు ఆడారు. కాబట్టి నవంబర్ 30న సౌతాఫ్రికా పై తొలి వన్డే కోసం రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ కలిసి మైదానంలోకి అడుగుపెడితే వారు సచిన్-ద్రవిడ్ రికార్డును అధిగమించి, భారతదేశం తరపున అత్యధిక అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడిన నంబర్ 1 జోడీగా చరిత్ర సృష్టించనున్నారు. ఈ వన్డే సిరీస్‌కు సంబంధించి బీసీసీఐ ఆదివారం (నవంబర్ 23) స్క్వాడ్‌ను ప్రకటించింది. రెగ్యులర్ ఓపెనర్ శుభ్‌మన్ గిల్ గాయం కారణంగా ఈ సిరీస్‌కు దూరమయ్యాడు. దీంతో వికెట్ కీపర్-బ్యాట్స్‌మెన్ అయిన కేఎల్ రాహుల్‌కు తాత్కాలిక కెప్టెన్‌గా బాధ్యతలు అప్పగించారు. భారత గడ్డపై చాలా రోజుల తర్వాత రోహిత్-కోహ్లీ జోడీని చూడబోతున్నందుకు అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. చివరిసారిగా వీరిద్దరూ స్వదేశంలో ఐపీఎల్ టోర్నమెంట్‌లో మాత్రమే కలిసి ఆడారు. రోహిత్-కోహ్లీ జోడీతో పాటు, సచిన్-ద్రవిడ్ (391), ద్రవిడ్-గంగూలీ (369), సచిన్-కుంబ్లే (367), సచిన్-గంగూలీ (341) జోడీలు కూడా




అంతర్జాతీయ క్రికెట్‌లో ఎక్కువ మ్యాచ్‌లు ఆడిన అగ్రశ్రేణి భారత జోడీలలో ఉన్నాయి. భారత్, సౌతాఫ్రికా మధ్య మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ నవంబర్ 30 నుంచి ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్‌లు రాంచీ, రాయ్‌పూర్, విశాఖపట్నంలో జరగనున్నాయి. మొదటి వన్డే నవంబర్ 30న రాంచీలో, రెండో వన్డే డిసెంబర్ 3న రాయ్‌పూర్‌లో, చివరి వన్డే డిసెంబర్ 6న విశాఖపట్నంలో జరగనుంది. వన్డే సిరీస్‌కు భారత స్క్వాడ్: కేఎల్ రాహుల్ (కెప్టెన్), రోహిత్ శర్మ, యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లీ, తిలక్ వర్మ, రిషబ్ పంత్, వాషింగ్టన్ సుందర్, రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్, నితీష్ కుమార్ రెడ్డి, హర్షిత్ రాణా, రుతురాజ్ గైక్వాడ్, ప్రసిద్ కృష్ణ, ధ్రువ్ జురెల్, అర్ష్‌దీప్ సింగ్

## సూపర్ ఓవర్‌లో పాక్ విజయం!

ఆసియా కప్ రైజింగ్ స్టార్స్ టీ20 టోర్నీలో పాకిస్థాన్ షాహీన్స్ టీమ్ విజేతగా నిలిచింది. ఆదివారం దోహా వేదికగా బంగ్లాదేశ్-ఏ జట్టుతో హెూరాహెూరీగా సాగిన ఫైనల్లో పాకిస్థాన్ షాహీన్స్ సూపర్ ఓవర్‌లో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ షాహీన్స్ నిర్ణీత 20 ఓవర్లలో 125 పరుగులే చేసింది. సాద్ మసూద్(26 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్స్‌లతో 38), అర్ఫత్ మిన్హాస్(23 బంతుల్లో 4 ఫోర్లతో 25), మాజ్ సదకత్(18 బంతుల్లో 2 ఫోర్లు, సిక్స్‌తో 23) టాప్ స్కోరర్లుగా నిలిచారు. బంగ్లాదేశ్-ఏ బౌలర్లలో రిపన్ మోండల్(3/25) మూడు వికెట్లు తీయగా.. రకిబుల్ హసన్(2/16) రెండు వికెట్లు పడగొట్టాడు. మెహెరోబ్, జిషన్ అలామ్, అబ్దుల్ గఫ్ఫర్ సక్లెయిన్ తలో వికెట్ తీసారు. అనంతరం బంగ్లాదేశ్-ఏ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లకు 125 పరుగులే చేసింది. హబిబుర్ రెహ్మాన్ సోహన్(17 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో 26), రకిబుల్ హసన్(21 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 24) టాప్ స్కోరర్లుగా నిలిచారు. పాకిస్థాన్ షాహీన్స్ బౌలర్లలో సుఫియన్ ముఖీమ్(3/11)మూడు వికెట్లు తీయగా.. అర్ఫత్ మిన్హాస్(2/5), అహ్మద్ దనియల్(2/11) రెండేసి వికెట్లు పడగొట్టారు. ఆఖరి ఓవర్‌లో బంగ్లాదేశ్ విజయానికి 7 పరుగులు అవసరం కాగా.. ఆ జట్టు కేవలం 6 పరుగులే చేసింది. పాక్ బౌలర్ అహ్మద్ దనియల్ కట్టుదిట్టంగా బౌలింగ్ చేశాడు. దాంతో సూపర్ ఓవర్‌కు దారి తీసింది. సూపర్ ఓవర్‌లో బంగ్లాదేశ్..3 బంతులే ఆడి 6 పరుగులే చేసి ఆలౌటైంది. సూపర్ ఓవర్ రూల్స్ ప్రకారం రెండు వికెట్లు పడితే ఆలౌటైనట్లు. మరోసారి అహ్మద్ దనియల్ అద్భుత బౌలింగ్‌తో ఆకట్టుకున్నాడు.

# గంభీర్ పేరుతో సోషల్ మీడియాలో గందరగోళం

టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ పేరుతో సైబర్ కేటుగాళ్లు సోషల్ మీడియాలో గందరగోళం సృష్టించారు. గంభీర్ పేరు, ఫోటోతో ఒక నకిలీ ఎక్స్ (ట్విట్టర్) ఖాతాను సృష్టించి, అందులో ఆయన కోచ్ పదవి నుంచి తప్పుకుంటున్నట్లు పోస్ట్ చేయడం క్రికెట్ వర్గాల్లో కలకలం రేపింది. ఇటీవల భారత జట్టు ప్రదర్శనపై, ముఖ్యంగా ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా పర్యటనల సమయంలో మిశ్రమ ఫలితాలు వస్తున్న నేపథ్యంలో, సోషల్ మీడియాలో గంభీర్ పేరుతో ఉన్న ఒక ఖాతా నుంచి ఒక పోస్ట్ ప్రత్యక్షమైంది. "భారత జట్టు కోచ్ బాధ్యతల నుంచి నేను తప్పుకుంటున్నాను. నాకు సహకరించిన వారందరికీ ధన్యవాదాలు" అనే అర్థం వచ్చేలా ఆ పోస్ట్ ఉంది. అచ్చం గంభీర్ అధికారిక ఖాతాను పోలిన విధంగా ప్రొఫైల్ పిక్చర్, బయో ఉండటంతో చాలా మంది నెటిజన్లు, క్రికెట్ అభిమానులు ఇది నిజమే అని పొరపడ్డారు. దీంతో క్షణాల్లో ఆ పోస్ట్ వైరల్ అయ్యింది. జట్టు వరుస వైఫల్యాల కారణంగా గంభీర్ ఈ నిర్ణయం తీసుకున్నారని కొందరు అభిమానులు ఆవేదన వ్యక్తం చేయగా, మరికొందరు ఇది ఫేక్ న్యూస్ అని అనుమానం వ్యక్తం చేశారు. ఆ పోస్ట్ చేసిన ఖాతాను నిశితంగా పరిశీలించగా, అది గంభీర్ అధికారిక ఖాతా కాదని తేలింది. గంభీర్ అధికారిక



ఖాతాకు ఉండే 'వెరిఫైడ్ టిక్' లేకపోవడం, యూజర్ నేమ్‌లో చిన్నపాటి మార్పులు ఉండటాన్ని గమనించిన నెటిజన్లు.. ఇది సైబర్ కేటుగాళ్ల పనే అని నిర్ధారించారు. ఎవరో ఆకతాయిలు కావాలనే గందరగోళం సృష్టించడానికి ఈ పని చేశారని స్పష్టమైంది. ఇలాంటి సున్నితమైన సమయంలో బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న వారి పేరుతో ఫేక్ న్యూస్ సృష్టించడంపై అభిమానులు మండిపడుతున్నారు. సోషల్ మీడియాలో వచ్చే ప్రతి వార్తను గుడ్డిగా నమ్మవద్దని, అధికారిక ఖాతాల నుండి వచ్చే సమాచారాన్నే పరిగణలోకి తీసుకోవాలని సైబర్ నిపుణులు సూచిస్తున్నారు.

# విడుదలకు ముందే పెద్ది రికార్డులు

## చికిరి చికిరి పాటకు వందమిలియన్ వ్యూస్



విడుదలకు ముందే రికార్డులను తన ఖాతాలో వేసుకుంటోంది 'పెద్ది'. రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ చిత్రం ప్రస్తుతం సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది. దానికి కారణం ఇటీవల విడుదలైన 'చికిరి చికిరి' పాటనే. ఈ పాట రికార్డు స్థాయిలో వ్యూస్‌ను సొంతం చేసుకుంటోంది. 16 రోజుల్లో అన్ని భాషల్లో కలిపి 100 మిలియన్ల వ్యూస్‌ను (10 కోట్ల వ్యూస్) సొంతం చేసుకున్నట్లు టీమ్ తాజాగా తెలిపింది. దీంతో రామ్‌చరణ్ అభిమానులు సంబరపడుతున్నారు. మరోవైపు ఈ పాటలోని హుక్‌స్టెప్ కూడా బాగా వైరలవుతోంది. దీన్ని ఏకంగా సోషల్ మీడియాలో 5 లక్షల మందికి పైగా రీక్రియేట్ చేసినట్లు నిర్మాణ సంస్థ తెలిపింది. ఇన్‌స్టా, యూట్యూబ్‌లో కలిపి ఇంతమంది దీన్ని రీల్స్ చేసినట్లు వెల్లడించింది. అలాగే హీరో నితిన్ కుమారుడు కూడా ఈ పాటకు చేతులు కదుపుతూ ఎంజాయ్ చేయడం అందరినీ ఆకట్టుకుంటోంది. చికిరి చికిరి... అంటూ సాగే ఈ సాంగ్‌ను ప్రముఖ సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్ స్వరపరచగా, మోహిత్ చౌహాన్ ఆలపించారు. బాలాజీ సాహిత్యం అందించారు. ఇందులో జాన్వీకపూర్ అచ్చియ్యమ్మగా కనిపించనున్నారు.

# మోక్షు డెబ్యూ.. హీరోయిన్ ఫిక్సా?




నందమూరి బాలకృష్ణ వారసుడు మోక్షజ్ఞ తేజ.. టాలీవుడ్ ఎంట్రీ కోసం అటు సినీ ప్రియులు.. ఇటు అభిమానులు ఎంతో వెయిట్ చేస్తున్న విషయం తెలిసిందే. ఇదిగో.. అదిగో అంటూ కొన్నేళ్లు గడిచిపోయాయి. ఆ తర్వాత గత ఏడాది మోక్షు బర్త్ డే నాడు.. టాలెంటెడ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మతో డెబ్యూ మూవీ ఉంటుందని ప్రకటించారు.
కానీ ఆ సినిమా కార్యరూపం దాల్చలేదు. రద్దు కూడా అయినట్లే. దీంతో మోక్షు డెబ్యూ డైరెక్టర్ ఆయనే.. ఈయనే అంటూ ఇటీవల రకరకాల వార్తలు వచ్చాయి. రీసెంట్ గా బాలయ్య.. తన కుమారుడు ఎంట్రీ గురించి మాట్లాడిన విషయం తెలిసిందే. ఇఫీ వేడుకల్లో.. బ్లాక్ బస్టర్ హిట్ మూవీ ఆదిత్య 369కి సీక్వెల్ తో మోక్షజ్ఞ ఎంట్రీ ఇస్తాడని క్లారిటీ ఇచ్చారు.ఆదిత్య 369లో నటించి సూపర్ హిట్ అందుకున్న బాలయ్య.. ఇప్పుడు ఆయన కొడుకు ఆ మూవీ సీక్వెల్ తో హీరోగా పరిచయం చేయనున్నారు. క్రిష్ జాగర్లమూడి మోక్షు డెబ్యూకు దర్శకత్వం వహిస్తారని తెలుస్తోంది. ప్రస్తుతం స్క్రిప్ట్ వర్క్ జరుగుతోందని.. త్వరలో అధికారికంగా ప్రాజెక్టు అనౌన్స్మెంట్ ఇవ్వనున్నారని సమాచారం.
అయితే ఇప్పుడు మోక్షజ్ఞ డెబ్యూ మూవీ హీరోయిన్ గురించి సోషల్ మీడియాలో చర్చ జరుగుతోంది. ఫిమేల్ లీడ్ ను ఫిక్స్ చేశారని టాక్ వినిపిస్తోంది. బాలీవుడ్ యంగ్ హీరోయిన్ రాషా తడానీ.. మోక్షు సరసన నటించనుందని ఊహాగానాలు చక్కర్లు కొడుతున్నాయి. అందులో నిజమెంతో తెలియకపోయినా.. వార్తలు మాత్రం వినిపిస్తున్నాయి.కాగా.. సీనియర్ బ్యూటీ రవీనా టాండన్, అనిల్ తడానీ కుమార్తె అయిన రాషా ఇప్పటికే బాలీవుడ్ లో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చింది. ఆమె చేసిన ఉయ్యమ్మ సాంగ్ ఫుల్ వైరల్ గా మారి అందరినీ ఆకట్టుకుంది. మంచి క్రేజ్ కూడా తెచ్చిపెట్టింది. ఇప్పుడు బాలయ్య కుమారుడి డెబ్యూ మూవీలో హీరోయిన్ గా నటించనుందని ప్రచారం జరుగుతోంది.అయితే ఇటీవల ఆమె టాలీవుడ్ డెబ్యూ ప్రాజెక్టు అనౌన్స్మెంట్ వచ్చిన విషయం తెలిసిందే. ఘట్టమనేని వారసుడు, దివంగత కృష్ణ మనవడు, రమేష్ బాబు కుమారుడు జయకృష్ణ ఫస్ట్ మూవీలో హీరోయిన్ రోల్ కు రాషానే సెలెక్ట్ చేశారు. రీసెంట్ గా అధికారికంగా ప్రకటించారు. ఇప్పుడు మోక్షు డెబ్యూ మేకర్స్ కూడా రివీల్ చేస్తారని తెలుస్తోంది. మరి చూడాలి అందులో ఎంతవరకు నిజముందో.



రాషా తడానీ

# కెవిఎన్ ప్రొడక్షన్‌లో రావిపూడి




ఈతరం దర్శకుల్లో దర్శకుడు అనిల్ రావిపూడి వినోదం ప్రధానంగా ఆయన సినిమాలుంటాయి. ఈ ఏడాది సంక్రాంతికి వెంకటేశ్‌తో 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాతో భారీ విజయాన్ని అందుకున్నారు. వచ్చే ఏడాది మెగాస్టార్ చిరంజీవితో 'మన శంకర వరప్రసాద్‌గారు' సినిమాతో ప్రేక్షకుల్ని అలరించేందుకు సిద్ధమవుతున్నారు. అయితే తాజాగా ఆయన గురించి ఓ వార్త నెట్టింట చక్కర్లు కొడుతుంది. దక్షిణాదిలో భారీ సినిమాలు చేస్తున్న కెవిఎన్ ప్రొడక్షన్‌లో ఓ సినిమా చేయబోతున్నారని వార్తలొచ్చాయి. ఆ వార్తలు నిజమే అన్నట్లు ఆదివారం అనిల్ రావిపూడి పుట్టినరోజు సందర్భంగా క్లారిటీ ఇచ్చారు. ఈ మేరకు ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు చెబుతూ నిర్మాణ సంస్థ ఓ పోస్ట్ పెట్టడంతో ఈ కాంబోలో సినిమా ఖాయమని క్లియర్ అయింది. అయితే ఇందులో హీరో ఎవరు? అనే వివరాలు వెల్లడించలేదు. ఇదే బ్యానర్‌లో చిరంజీవి - బాబీ కొల్లి సినిమా, యష్, విజయ్ ప్రాజెక్టులు ఉన్నాయి. అలాగే పవన్‌కల్యాణ్, లోకేశ్ కనకరాజ్ కాంబోలో కూడా ఓ సినిమా ఉంటుందని టాక్ నడుస్తోంది.

# ఫిబ్రవరి 13న స్వయంభు

హీరో నిఖిల్ సిద్ధార్థ అభిమానుల నిరీక్షణకు చిత్ర బృందం తెరదించింది. ఆయన కథానాయకుడిగా నటిస్తున్న భారీ పీరియడ్ యాక్షన్ డ్రామా 'స్వయంభు' విడుదల తేదీని అధికారికంగా ప్రకటించింది. ఈ చిత్రాన్ని 2026 ఫిబ్రవరి 13న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్లు మేకర్స్ తెలిపారు.
కొంతకాలంగా ఈ సినిమా నుంచి ఎలాంటి అప్‌డేట్ రాకపోవడంతో ఫ్యాన్స్ ఎదురుచూస్తున్నారు.విడుదల తేదీ ప్రకటన సందర్భంగా 'రైజ్ ఆఫ్ స్వయంభు' పేరుతో ఓ ప్రత్యేక వీడియోను కూడా రిలీజ్ చేశారు. ఇందులో యుద్ధ సన్నివేశాలు, భారీ సెట్టింగులు, నిఖిల్ వారియర్ లుక్ సినిమాపై అంచనాలను అమాంతం పెంచేశాయి. మొత్తం మీద ఈ వీడియో గూస్‌బంప్స్ తెప్పిస్తోంది. ఇక, ఈ సినిమా షూటింగ్ ఇప్పటికే పూర్తయిందని చిత్ర బృందం వెల్లడించింది. త్వరలోనే ప్రమోషన్లు పెద్ద ఎత్తున ప్రారంభించనున్నట్లు తెలుస్తోంది.
'కార్తికేయ 2'తో పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపు పొందిన నిఖిల్, ఈ చిత్రంతో పాన్ వరల్డ్ మార్కెట్‌ను లక్ష్యంగా చేసుకున్నారు. తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళంతో పాటు చైనీస్, స్పానిష్, అరబిక్ భాషల్లో కలిపి మొత్తం 8 భాషల్లో ఈ సినిమా విడుదల కానుంది. భరత్ కృష్ణమాచారి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో సంయుక్తా, నభా నటేశ్ హీరోయిన్లుగా నటిస్తున్నారు.
పిక్సెల్ స్టూడియోస్ బ్యానర్‌పై భువన్, శ్రీకర్ నిర్మిస్తుండగా, ఠాగూర్ మధు సమర్పిస్తున్నారు. 'బాహుబలి' ఫేమ్ కె.కె. సెంథిల్ కుమార్ సినిమాటోగ్రఫీ, 'కేజీఎఫ్' ఫేమ్ రవి బస్రూర్ సంగీతం ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి.



# నటి శ్రద్ధాకపూర్‌కు గాయం



నటి శ్రద్ధాకపూర్ ప్రస్తుతం 'ఈఠా'లో నటిస్తోన్న సందర్భంగా ఇటీవల ఈ సినిమా షూటింగ్‌లో ఆమె కాలుకు గాయమైంది. దీంతో అభిమానులు ఆందోళన చెందారు. తాజాగా తన హెల్త్ అప్‌డేట్‌ను శ్రద్ధా పంచుకున్నారు. విశ్రాంతి తీసుకుంటున్నట్లు తెలిపారు. ఒక అభిమాని గాయం ఎలా ఉందని పోస్ట్ పెట్టగా దానికి ఆమె రిప్లై ఇచ్చారు. 'పెద్ద దెబ్బ ఏం కాదు.. కాలి కండరానికి దెబ్బ తగిలి కొంచెం ఫ్రాక్చర్ అయింది. డాక్టర్లు విశ్రాంతి తీసుకోమన్నారు. నేను క్షేమంగానే ఉన్నా. త్వరలోనే మీ ముందుకు వస్తాను' అని చెప్పారు. లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వంలో 'ఈఠా' తెరకెక్కుతోంది. ఇటీవల నాసిక్‌లో ఒక భారీ సెట్ వేసి షూటింగ్ నిర్వహిస్తుండగా శ్రద్ధా కాలికి గాయమైంది. భారీ కాస్ట్యూమ్స్ ధరించి డ్యాన్స్ వేస్తుండగా ప్రమాదం జరిగింది. ఎడమ కాలుకు గాయం కావడంతో షూటింగ్‌ను కొన్ని రోజులు నిలిపివేశారు . ఈ సినిమా కోసం ఆమె 15 కిలోల బరువు పెరిగినట్లు కూడా వార్తలు వచ్చాయి.

# సంక్రాంతి రేసు నుంచి తప్పుకున్న నవీన్ పోలిశెట్టి?



యంగ్ హీరో నవీన్ పోలిశెట్టి, మీనాక్షీ చౌదరి జంటగా మారి దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం అనగనగా ఒక రాజు. సితార ఎంటర్ టైన్మెంట్స్ బ్యానర్ పై సూర్య దేవర నాగవంశీ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాడు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి రిలీజైన పోస్టర్స్, ప్రమోషనల్ కంటెంట్ అంతా మంచి ఆదరణను అందుకున్నాయి. ఎన్నో ఏళ్లగా ఈ సినిమా రిలీజ్ కోసం ఎదురుచూస్తూ ఉంది. ఎట్టకేలకు వచ్చే ఏడాది సంక్రాంతి బరిలో రాజుగారు దిగుతున్నారు అంటూ మేకర్స్ ప్రకటించారు. దీంతో అందరూ ఈ సినిమా కోసం ఎదురుచూస్తూ ఉన్నారు. ఈ మధ్యనే నవీన్ పోలిశెట్టి ప్రమోషన్స్ తో అదరగొట్టాడు. అయితే అది కూడా మూడునాళ్ళ ముచ్చటగా మారిపోయింది. అందుతున్న సమాచారం ప్రకారం ఈ సంక్రాంతి బరిలో కూడా



# జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్‌కు డైరెక్టర్ మారుతి క్షమాపణ

ప్రభాస్ హీరోగా నటిస్తున్న 'రాజాసాబ్' సినిమా ఈవెంట్‌లో తాను చేసిన వ్యాఖ్యలపై చెలరేగిన వివాదంపై దర్శకుడు మారుతి స్పందించారు. జూనియర్ ఎన్టీఆర్ అభిమానులకు ఆయన క్షమాపణలు తెలిపారు. ఎవరినీ అగౌరవపరిచే ఉద్దేశం తనకు లేదని, తన మాటలు ఎవరినైనా బాధపెట్టి ఉంటే చింతిస్తున్నానని పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని విమల్ థియేటర్‌లో ఆదివారం సాయంత్రం 'రాజాసాబ్' ఫస్ట్ సింగిల్ లాంఛ్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మారుతి మాట్లాడుతూ.. 'ఈ సినిమా తర్వాత కాలర్ ఎగరేసుకుంటారు లాంటి మాటలు నేను చెప్పను. ప్రభాస్ లాంటి కటౌట్‌కు అవి చాలా చిన్న మాటలు' అని అన్నారు. ఈ వ్యాఖ్యలు 'కాలర్ ఎగరేయడం' అనే పదం తమ హీరోకు చెందిందని భావించిన జూనియర్ ఎన్టీఆర్ అభిమానులకు ఆగ్రహం తెప్పించాయి. దీంతో సోషల్ మీడియాలో మారుతిపై ట్రోలింగ్ మొదలైంది. ఈ వ్యవహారం ప్రభాస్, ఎన్టీఆర్ అభిమానుల మధ్య మాటల యుద్ధానికి దారితీయడంతో మారుతి వివరణ ఇచ్చారు. ఈ మేరకు తన ఎక్స్ ఖాతాలో ఓ పోస్ట్ పెట్టారు. "ఎన్టీఆర్ గారి ప్రతి అభిమానికి హృదయపూర్వకంగా క్షమాపణలు చెబుతున్నాను. ఎవరినీ బాధపెట్టడం నా